# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 01, సంచిక : 221, పేజీలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు ( 9491020055) గురువారం - 24 - అక్టోబర్ - 2024


## తొలిసారి ఎన్నికల బరిలోకి ప్రియాంకగాంధీ

నామినేషన్ దాఖలు చేసిన ప్రియాంకగాంధీ..

నామినేషన్ దాఖలుకు ముందు సోదరుడు రాహుల్‌తో కలిసి రోడ్‌షో

ప్రియాంక ప్రత్యర్థులుగా నవ్య హరిదాస్, సత్యన్ మొకెరి



2

## ఐదేళ్ల తర్వాత మోదీ-జిన్‌పింగ్ భేటీ..

ఇద్దరు నేతల మధ్య కీలక చర్చలు!

ఇరువురి మధ్య సరిహద్దు వివాదంతోపాటు పలు కీలక అంశాలు ప్రస్తావనకు వచ్చినట్లు సమాచారం

గతంలో 11 అక్టోబర్ 2019న ప్రధాని మోదీ, జిన్‌పింగ్‌లు సమావేశం



## ఆ పథకంతో దేశంలో అభివృద్ధి పరుగులు..

## మౌలిక వసతులకు ప్రాధాన్యం

మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల ప్లానింగ్, అమలు విషయంలో శాఖల మధ్య సమన్వయం

రైల్వేలు, రోడ్డు మార్గాలు తదితర 16 రంగాలకు చెందిన అభివృద్ధి ప్రాజెక్టులను ఒక డిజిటల్ ప్లాట్ ఫాంపైకి




2




## ఏటా 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు..

శారదా పీఠానికి ఇచ్చిన భూమి వెనక్కి: ఏపీ కేబినెట్ కీలక నిర్ణయాలివే

చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ భేటీ

గ్యాస్ సిలిండర్ కొనుగోలు చేస్తే 48 గంటల్లో ఖాతాల్లో నగదు జమ

శారదా పీఠానికి ఇచ్చిన 15 ఎకరాల భూమిని వెనక్కి తీసుకోవాలని కేబినెట్ నిర్ణయం

## రాష్ట్రంలో ఘోరమైన పరిస్థితులు..

# రెడ్‌బుక్ పాలన సాగుతోంది

- సహానా కుటుంబాన్ని పరామర్శించిన జగన్
- పార్టీ తరఫున సహానా ఫ్యామిలీని ఆదుకుంటామన్న మాజీ సీఎం
- ఆమె మృతికి కారణమైన నవీన్ టీడీపీకి చెందిన వాడన్న వైసీపీ అధినేత
- రాష్ట్రంలో శాంతి భద్రతలు దిగజారిపోయాయని వ్యాఖ్య
- ఆడవాళ్లకు రక్షణలేకుండా పోయిందని ఆవేదన



వివరాలు 2లో..

అమరావతి: గుంటూరు జిల్లా తెనాలికి చెందిన యువతి సహానా.. రౌడీషీటర్ నవీన్ దాడిలో తీవ్రంగా గాయపడి మృతిచెందిన విషయం తెలిసిందే. గుంటూరు జీజీహెచ్‌లో ఉన్న ఆమె మృతదేహాన్ని మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ పరిశీలించారు. మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పార్టీ తరఫున సహానా ఫ్యామిలీని ఆదుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే రాష్ట్రంలో ఇప్పటివరకు వివిధ ఘటనలలో చనిపోయిన ఆరుగురు ఆడపిల్లల కుటుంబాలకు వైసీపీ తరఫున రూ.10లక్షలు ఆర్థిక సాయం ఇస్తామన్నారు. అనంతరం జగన్ విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో దారుణపరిస్థితులు ఉన్నాయని, రెడ్‌బుక్ పాలన సాగుతుందని విమర్శించారు. సహానా మృతదేహాన్ని పరిశీలించిన తనకు ఆమె శరీరంపై కమిలిన గాయాలు కనిపించాయన్నారు. ఆమెపై అఘాయిత్యానికి పాల్పడి, ఆసుపత్రిలో చేర్పించి వెళ్లిపోయారని ఆరోపించారు. ఆమె మృతికి కారణమైన




## మొన్న బుడమేరు..

## నేడు పండమేరు..

- అతలాకుతలం చేసిన వాగులు
- విజయవాడలో కురిసిన భారీ వర్షాలతో ఓవైపు కృష్ణమ్మ.. మరోవైపు బుడమేరు పొంగి పొర్లడంతో జనజీవనం అస్తవ్యస్తమైంది
- అనంతపురంలో కూడా తాజాగా కురిసిన భారీ వర్షాలతో పండమేరు వాగు శివారు కాలనీలపై విరుచుకుపడింది
- పండమేరు వాగు పరివాహక ప్రాంతంలోని పలు కాలనీలోని ఇళ్లలోకి వరద నీరు చేరడంతో భారీగా ఆస్తి నష్టం




## బండి సంజయ్‌కు కేటీఆర్ లీగల్ నోటీసులు..

- నోటీసుతోనే జవాబిస్తానన్న సంజయ్
- వారం రోజుల్లో బేషరతుగా క్షమాపణలు చెప్పకపోతే లీగల్ యాక్షన్ తప్పదని నోటీసుల్లో కేటీఆర్
- తాటాకు చప్పుళ్లకు భయపడేది లేదు
- రాజకీయంగా ఎదుర్కోలేక లీగల్ నోటీసులా..? విమర్శలకు నోటీసులే సమాధానమా..
- నేను కూడా నోటీసులు పంపుతా.. కాచుకో. నన్ను అవమానిస్తూ మాట్లాడితేనే బదులిచ్చా. మాటకు మాట.. నోటీసుకు నోటీసుతోనే జవాబిస్తా

# మొదలుపెట్టిన ప్రియాంక గాంధీ...

## రాహుల్ ఆసక్తికర వ్యాఖ్యలు

- హర్యానా, జమ్మూకశ్మీర్ ఎన్నికల తర్వాత దేశంలో మరో అత్యంత ఆసక్తికరమైన పోరు
- రాహుల్ గాంధీ రాజీనామా చేసిన వయనాడ్ లోక్ సభ నియోజకవర్గానికి నవంబర్ 13న ఉప ఎన్నిక
- వయనాడ్ అవసరాల కోసం ఉద్వేగభరితమైన ఛాంపియన్ గా, పార్లమెంట్ లో శక్తివంతమైన వాయిస్ గా ప్రియాంక ఎదుగుతారు



వివరాలు 2లో..

ఢిల్లీ: హర్యానా, జమ్మూకశ్మీర్ ఎన్నికల తర్వాత దేశంలో మరో అత్యంత ఆసక్తికరమైన పోరు జరగబోతోంది. ఇందులో భాగంగా... రాహుల్ గాంధీ రాజీనామా చేసిన వయనాడ్ లోక్ సభ నియోజకవర్గానికి నవంబర్ 13న ఉప ఎన్నిక జరగనుంది. ఈ ఎన్నికల్లో పోటీ చేస్తోన్న కాంగ్రెస్ అభ్యర్థి ప్రియాంక గాంధీ బుధవారం నామినేషన్ వేశారు. మంగళవారం సాయంత్రం కేరళకు చేరుకున్న కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా... తన తల్లి సోనియా గాంధీతో కలిసి బుధవారం వయనాడ్ లోక్ సభ స్థానానికి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ప్రియాంక వెంట కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ ఉన్నారు.




## కొండా సురేఖ వ్యాఖ్యలతో నా పరువు, ప్రతిష్ఠ దెబ్బతిన్నాయి.. కోర్టులో కేటీఆర్

సమంత, నాగచైతన్య నావల్లే విడిపోయారంటూ సురేఖ అసభ్యంగా మాట్లాడారు: కోర్టులో కేటీఆర్ సుదీర్ఘ వాంగ్మూలం


ఫోన్ ట్యాపింగ్ చేశానని, డ్రగ్స్ తీసుకున్నానంటూ ఆరోపించారన్న కేటీఆర్

ఆమె చేసిన వ్యాఖ్యలు చెప్పాలంటే ఇబ్బందికరంగా ఉన్నాయన్న కేటీఆర్

బాధ్యత గల పదవిలో ఉండి తన పరువుకు నష్టం కలిగేలా వ్యాఖ్యలు చేశారన్న కేటీఆర్

## తీరం దాటనున్న దానా తుఫాన్..

# 120 కి.మీ వేగంతో గాలులు



దానా తుఫాన్ తీరం వైపు దూసుకొస్తోంది. ఈ తుఫాన్ పెను బీభత్సం సృష్టించనుంది. ఈ మేరకు భారత వాతావరణ శాఖ ఇప్పటికే ఆయా రాష్ట్రాలను అలర్ట్ చేసింది. ప్రాముఖ్యంగా పశ్చిమబెంగాల్, ఒడిశాపై తీవ్ర ప్రభావం చూపనుంది. ప్రస్తుతం ఇది పారాదీప్‌కు ఆగ్నేయంగా 460 కి.మీ, ధమ్రాకు 490 కి.మీ, సాగర్ ద్వీపానికి 540 కి.మీ దూరంలో కేంద్రీకృతమై ఉంది. గురువారం (అక్టోబర్ 24) తెల్లవారుజామున ఒడిశా, బెంగాల్ తీరం దాటే అవకాశం ఉంది. ఇక అక్టోబర్ 25న తీవ్ర తుఫానుగా మారి తీవ్ర అలజడి సృష్టించనుంది. ఇక తీరం దాటే సమయంలో గాలి వేగం గంటకు 110 కి.మీ నుంచి 120 కి.మీ వేగంతో ఉండనుందని ఐఎండీ తెలిపింది. వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో బెంగాల్, ఒడిశా ప్రభుత్వాలు అప్రమత్తం అయ్యాయి. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలను అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఇంకోవైపు ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా ఎన్డీఆర్ఎఫ్ బృందాలు మోహరించాయి. రాష్ట్ర స్థాయి అధికారులు కూడా సిద్ధమయ్యారు. ఇదిలా ఉంటే తుఫాన్ కారణంగా రైల్వేశాఖ అప్రమత్తం అయింది. ముందు జాగ్రత్తగా రైలు సర్వీసులను నిలిపివేసింది. ఈనెల 25 వరకు ట్రైన్ సర్వీసులు ఉండబోవని ఈస్ట్ కోస్ట్ రైల్వే తెలిపింది.



వివరాలు 2లో..

## ఆస్తుల వివాదం.. తల్లి, చెల్లిపై పిటిషన్ వేసిన మాజీ సీఎం వైఎస్ జగన్


తల్లి విజయమ్మ, చెల్లి వైఎస్ షర్మిలపై నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ లో ఫిర్యాదు

సరస్వతి పవర్ అండ్ ఇండస్ట్రీస్ ప్రైవేటు లిమిటెడ్ షేర్ల వివాదంపై క్లాసిక్ రియాల్టీ ప్రైవేటు లిమిటెడ్, వైఎస్ జగన్, వైఎస్ భారతి రెడ్డి పేర్లతో ఐదు పిటిషన్లు దాఖలు

## ఆ బాలిక కుటుంబానికి రూ.10 లక్షల ఆర్థిక సాయం

# ప్రకటించిన సీఎం చంద్రబాబు..

- పెట్రోల్ దాడికి గురై మృతి చెందిన విద్యార్థిని తల్లితో సీఎం చంద్రబాబు స్వయంగా ఫోన్ లో
- నిందితుడిని అరెస్ట్ చేశారు.. అతడికి కఠిన శిక్ష పడేలా చూస్తాం
- బాలిక తల్లికి ఉపాధి కల్పించేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశం



వివరాలు 2లో..

అమరావతి: వైఎస్ఆర్ కడప జిల్లా బద్వేల్ లో పెట్రోల్ దాడికి గురై మృతి చెందిన ఇంటర్ విద్యార్థిని కుటుంబాన్ని సీఎం చంద్రబాబు పరామర్శించారు. ఆమె కుటుంబానికి రూ.10 లక్షల ఆర్థికసాయం ప్రకటించారు. బాధిత కుటుంబసభ్యులతో ఫోన్ లో మాట్లాడి పరామర్శించారు ముఖ్యమంత్రి చంద్రబాబు. పెట్రోల్ దాడికి గురై మృతి చెందిన విద్యార్థిని తల్లితో సీఎం చంద్రబాబు స్వయంగా ఫోన్ లో మాట్లాడారు. మీ కుటుంబానికి అండగా ఉంటానని ధైర్యం చెప్పారు. నిందితుడిని అరెస్ట్ చేశారని తెలిపిన సీఎం చంద్రబాబు.. అతడికి కఠిన శిక్ష పడేలా

## గ్రామాలయ మరియు సార్ద్స్ సంస్థ ఆధ్వర్యంలో... డేటాల్ హ్యాండ్ వాషింగ్ కార్యక్రమం




పుల్లలచెరువు, మండలం రిపోర్టర్ - లక్ష్మణ్ (శుభోదయం న్యూస్): పుల్లలచెరువు మండలం లోని కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయంలో డేటాల్ బానేగా స్వస్తి ఇండియా.కార్యక్రమంలో భాగంగా గ్రామాలయ మరియు సార్ద్స్ సంస్థ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ టీ. లక్ష్మి ఆధ్వర్యంలో విద్యార్థులకు డేటాల్ హ్యాండ్ వాషింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పాఠశాల విద్యార్థిని లు చేతులుఎలా శుభ్రంగా ఉంచుకోవడం లో కొన్ని పద్ధతులు పాటించాలి అని అవగాహనా కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. డేటల్ సబ్బులు విద్యార్థులకు అందించడం జరిగింది మరియు సర్టిఫికెట్ కూడ పొందడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ లిల్లి ప్రకాశ వాణి , టీచర్స్ మరియు విద్యార్థులు పాలుగొన్నారు.

# జూదరులు ఐదుగురు అరెస్ట్



పుల్లలచెరువు, మండలం రిపోర్టర్ - లక్ష్మణ్ (శుభోదయం న్యూస్): ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్, ఐ.పి.యస్., ఆదేశాల మేరకు, పుల్లలచెరువు పోలీస్ స్టేషన్ పరిధిలోని ముటుకుల గ్రామంలో జూదం ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను పుల్లలచెరువు ఎస్.ఐ.సంపత్ కుమారు మరియు సిబ్బంది సహాయంతో పట్టుకొని రూ. 6100 /-, నగదును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేయడమైనది.

## పొగాకు పంటలను పరిశీలించిన ఆర్ ఎ ఆర్ ఎస్ శాస్త్రవేత్తలు



నంద్యాల, మండల రిపోర్టర్ మోహన్ (శుభోదయం న్యూస్): ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం దత్తత గ్రామమైన పులిమద్ది గ్రామం నందు శాస్త్రవేత్తలు శివ రామకృష్ణ, పొగాకు శాస్త్రవేత్త పులిబాయి మేడం పొగాకు పంట లను పరిశీలించి,రైతులకు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగినది. ఇందులో భాగంగా అధిక వర్షానికి లోనైనటువంటి పొగాకు ఆకులు వడలిపోయినచో వాటికి నివారణకు 19-19-19 5గ్రా గ్రాములు లీటర్ నీటి కి కలిపి పిచికారి చేసుకోవలసినదిగా తెలుపడమైనది. అలాగే పొగాకు నల్ల కాడ తెగులు నివారణకు రిడోమిల్ గోల్డ్ రెండు గ్రాములు లీటర్ నీటి కి పిచికారి చేసుకోవాల్సిందిగా తెలుపడం అయినది. అలాగే కప్ప కన్ను తెగులు నివారణకి డైఫేనకొనజోల్ లేదా ప్రోపికోనజోల్ 1 %ఎత్రీ% లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవలసిందిగా తెలుపడమైనది. లద్దె పురుగు నివారణకు కొరాజన్ 0.4%ఎత్రీ% లీటర్ నీటికి, స్పినోసైడ్ 0.2 లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాల్సిందిగా తెలుపడమైనది. శాస్త్రవేత్తలతో పాటు పులిమద్ది గ్రామ రైతు సోదరులు, సురేష్ రెడ్డి పాల్గొనడం జరిగింది.

## ప్రభుత్వ భూముల పరిరక్షణ కొరకు వినతి



విశాఖ ఉమ్మడి జిల్లా బ్యూరో - షేక్ ఇస్మాయిల్ (శుభోదయం న్యూస్): అనకాపల్లి జిల్లా పరవాడ మండలంలో భూముల'రీ'సర్వే పూర్తయిన పరవాడ రెవెన్యూ గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వారి ఆదేశముల ననుసరించి బుధవారం మండల తాసిల్దార్ ఎస్.వి.అంబేద్కర్ వారు జరిపిన 'రీ' సర్వే గ్రామసభలో వినతిపత్రం సమర్పించడమైనది. పరవాడ రెవెన్యూ గ్రామం పరిధిలో గల నీటి ప్రవాహ భూములు, కొండలు, గుట్టలు, వాగులు, పంట కాలువలు, ప్రభుత్వ రోడ్లు, పాఠశాలలు, దేవాలయాలు, రుద్రభూమి సామూహిక భూములకు సంబంధించి వినతి పత్రంలో విన్నవించుకున్నాము.ఇందుకు సంబంధించి రెవిన్యూ గ్రామసభ నిర్వహణ అధికారులు అర్జీ నమోదు చేసి సంబంధిత రసీదును జారీ చేసియున్నారు. ఈ కార్యక్రమంలో పైల చిన అక్కునాయుడు . పైల బుజ్జి.పైల సత్యనారాయణ.చిప్పాడ రామారావు.స్థానిక రైతులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పూరిపాక కూల్చివేత

బుచ్చయ్యపేట మండలం రిపోర్టర్ జి.శ్రీను (శుభోదయం న్యూస్): మండలం ఎల్బిబి అగ్రహారం గ్రామంలో జీవనాధారమైన పూరిపాకను స్థానికులు కూల్చేశారు. గ్రామానికి చెందిన బోయిన అర్చన గత 40 ఏళ్లుగా స్థానిక గుప్తా గారి షాప్ పక్కన పూరిపాక నిర్మించుకుని ఇడ్లీ అమ్ముతూ జీవనం సాగించేవాడు. అర్జున గత నెలలో మరణించడంతో వారి కుటుంబీకులు అదే పాకలో ఇడ్లీ అమ్ముతూ జీవనం సాగిస్తున్నారు. పక్కనే ఉన్న ఇంటి యజమాని బొబ్బిలి అర్జున అతని భార్య ఇంటి ప్రహరీ నిర్మించుటకు అడ్డంగా ఉందని పూరిపాకను బుధవారం నెలమట్టం చేశారు. నెలమట్టం అయినా పాకనీ చూసి అర్జున భార్య మరియు కూతురు దేవి అన్నారు జీవనాధారమైన పూరిపాకను కూల్చివేసిన వాళ్లపై చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు.

## ఐదు లక్షల సొంత నిధులతో సోమశిల ఉత్తర కాలువపై....

### కల్వర్ట్ నిర్మాణం చేపట్టిన ఎమ్మెల్యే ఇంటూరు నాగేశ్వరరావు



లింగసముద్రం, రిపోర్టర్ సురేష్ (శుభోదయం న్యూస్): ఇటీవల రాళ్లపాడు ప్రాజెక్టు సందర్శనకు వెళ్లిన కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు సోమశిల ప్రాజెక్టు నుంచి రాళ్లపాడు ప్రాజెక్టుకు నీరు ప్రవహిస్తున్న ఉత్తర కాలవను అధికారులు,రైతులు కలిసి పరిశీలించారు.కలిగిరి మండలం జిర్రావారిపాలెం వద్ద కాలువ నీటి ప్రవాహం తగ్గటానికి గల కారణాలు అధికారులు అడిగి తెలుసుకున్నారు. జిర్రావారిపాలెం రైతులు తమ పొలాలకు వెళ్లేందుకు ఉత్తర కాలవపై చిన్న చిన్న పైపులతో కల్వర్టు నిర్మించుకున్నారు.ఆప్రాంతంలో కాలువలో పూడిక వలన నీటి ప్రవాహానికి అంతరాయం ఏర్పడుతుందని అధికారులు శాసనసభ్యులు వారికి వివరించారు.వెంటనే ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు స్పందిస్తూ అచ్చుటి గ్రామ రైతులకు ఇబ్బంది లేకుండా కాలువ ద్వారా నీరు సక్రమంగా రాళ్లపాడు ప్రాజెక్టు చేరేందుకు సొంత నిధులు ఐదు లక్షల రూపాయలతో మట్టిపూడిక,పెద్ద పైపులతో కల్వర్టు నిర్మాణం పూర్తి చేస్తానని మాట ఇచ్చారు.అధికారులు వెంటనే పనులు ప్రారంభించి గురువారం సాయంత్రం కల్లా పనులు పూర్తి చేసేందుకు కసరత్తు చేస్తున్నారు.. సమస్యను తెలుసుకున్న వెంటనే పరిష్కరించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు రాళ్లపాడు ఆయకట్టు రైతులు ధన్యవాదాలు తెలిపారు..

# ఆర్.ఎ.ఆర్ ఎ.స్ లో కాంట్రాక్ట్ కార్మికులను పాత పద్ధతిలోనే పిలవకుంటే

# ఆందోళన ఉధృతం చేస్తాం : సిఐటియు




నంద్యాల, మండల రిపోర్టర్ మోహన్ (శుభోదయం న్యూస్): ఆచార్య ఎన్జీరంగా విశ్వవిద్యాలయం నంద్యాల పట్టణంలోని ఆర్.ఏ.ఆర్.ఎస్ లో కాంట్రాక్ట్ వర్కర్స్ ని పాత పద్ధతిలోనే మస్టర్ పిలిచి పనులు చేయించుకోవాలని,కాంట్రాక్టు ఏ పద్ధతిలో ఎలాంటి నోటీసు లేకుండా ఎవరికి తెలియకుండా ఎందుకు ఇచ్చారో తెలియజేయాలని, ఆర్ ఎ ఆర్ఎస్ ఏడిఆర్ నియంతృత్వ వైఖరి నశించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో కాంట్రాక్టు కార్మికులు నిరసన తెలియజేయడం జరిగింది.ఈకార్యక్రమంలో సిఐటియు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మణ్, కే మహమ్మద్ గౌస్ లతోపాటు కాంట్రాక్టు కార్మికులు అయ్యన్న, పుల్లయ్య, నాగేశ్వరమ్మ, సుజాత వీటితోపాటు 80 మంది కార్మికులు పాల్గొనడం జరిగింది.అనంతరం సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తోట మద్దులు, పట్టణ అధ్యక్ష ,కార్యదర్శులు లక్ష్మణ్ , కే మహమ్మద్ గౌస్ లు మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో ఆచార్య ఎన్జీరంగా విశ్వవిద్యాలయం ఆర్య ఆర్ఎస్ ఏర్పడిన 130 సంవత్సరాల నుండి గత నెల చివరి వరకు మాస్టర్ను లోపల నే పిలిచి కాంట్రాక్టు కార్మికులను పనిచేయుచుకునే వారిని నేడు చిన్నచిన్న సమస్యలు వస్తున్నాయని వీళ్ళను గేటు బయట మస్టర్ వేయించుకొని పనిచేయించుకోవాలని ప్రస్తుతం ఉన్న ఫారం సూపరిండెంట్ , ఏడిఆర్ నియంతృత్వంగా వ్యవహరించడం సరైంది కాదని, గతంలో మాదిరిగానే పాత పద్ధతిలో మస్టర్ లోపల పిలిచి పనులు చేయించుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కార్మికులకు సంబంధించిన పిఎఫ్ లో లోటుపాట్లు ఏళ్ల తరబడి ఉన్న వాటిని పరిష్కారం చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని, కాంట్రాక్టు కార్మికుల మధ్య పేర్లు మార్చుతూ గొడవలు సృష్టిస్తూ చిన్నచిన్న సమస్యలను తీవ్రతరం చేస్తూ కార్మికుల మధ్య అనైక్యతను సృష్టిస్తూ గొడవలకు కారణమవుతున్నారని అన్నారు. కాంటాక్ట్ బిడ్ వేసే సమయంలో ఆఫీసులో ఉండే నోటీస్ బోర్డు కు లేదా పేపర్ ప్రకటన ఇవ్వాలని అలాంటివేమి జరగకుండా ఎవరికి తెలియకుండా తమ దగ్గర పనిచేసే వర్కర్ తో మస్టర్ను పిలిపించడం లో అంతర్యం ఏమిటని కాంట్రాక్టు ఎవరికి వచ్చిందో కాంట్రాక్టు కార్మికులకు తెలియజేయాలని, కాంట్రాక్టు పొందిన వాళ్లెవరో నేటికి తెలియడం లేదని కేవలం ఫారం సూపరిండెంట్ , ఏ డి ఆర్ లకు మాత్రమే తెలుసని గుట్టుచప్పుడు కాకుండా జరుగుతున్న వాటిని బయటపెట్టాలని, ఫారం సూపరిండెంట్ దగ్గర పనిచేసే కాంట్రాక్టు ఉద్యోగిని మస్టర్ కోసం ఉపయోగించుకోవడం ఏమిటని, రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా నంద్యాల ఆర్ ఎ ఆర్ఎస్ లో జరగడం చాలా దారుణమని, వీటి పైన నంద్యాల ఎమ్మెల్యే, మంత్రి వర్యులు శ్రీ ఎన్.ఎం.డి ఫరూక్ గారు, జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గనియ గారు, ఆచార్య ఎన్జీరంగా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్స్ లర్ చొరవచూపి ఆర్ ఏ ఆర్ ఎస్ లో జరుగుతున్న వాటిపై సమీక్ష నిర్వహించాలని కాంట్రాక్ట్ కార్మికులకు న్యాయం చేయాలని కోరారు లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని తెలియజేశారు.

# విద్యార్థి సంఘాలను పెంచి పోషించిన కరస్పాండెంట్లే విద్యార్థి సంఘాలపై ఫిర్యాదా?

## పిడిఎస్యు, ఏఐఎస్ఎఫ్




నంద్యాల, మండలం రిపోర్టర్ మోహన్ (శుభోదయం న్యూస్): స్థానిక నంద్యాల సిపిఐ కార్యాలయంలో జరిగిన పిడిఎస్యు,ఏఐఎస్ఎఫ్ ముఖ్య నాయకుల సమావేశంలో ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ వారికి విజ్ఞప్తి చేసిన %ుఞుఖ% రాష్ట్ర అధ్యక్షులు రఫీ, ఏఐఎస్ఎఫ్ నంద్యాల జిల్లా కార్యదర్శి ధనుంజయ్,ఈ సందర్భంగా %ుఞుఖ% రాష్ట్ర అధ్యక్షులు రఫీ,ఏఐఎస్ఎఫ్ నంద్యాల జిల్లా కార్యదర్శి ధనుంజయ్, మాట్లాడుతూ నిన్న నంద్యాల జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ వారు విద్యార్థి సంఘాలను, విలేకరులను నకిలీ అని సంబోధిస్తూ చేసినటువంటి వ్యాఖ్యలను ఖండిస్తున్నమ్మన్నారు. ఎందుకంటే ఏదైతే విద్యార్థి సంఘం నాయకులైన విలేకరులైన మీ పాఠశాల వద్దకు వచ్చి బెదిరించి మీ స్కూల్లో మూసి వేయిస్తామని మాట్లాడినారో ఆ సంఘాల పేర్లను ఆ విలేకరుల పేర్లను బహిర్గతం చేసి మీరు జిల్లా ఎస్పీకి జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేసి ఉంటే బాగుండేదని వారు సూచించారు. నంద్యాలలో కుల సంఘాలు మత సంఘాలు, విద్యార్థి సంఘాలు ప్రాంతీయ సంఘాలు పెరిగిపోయాయి ప్రధాన కారణం నంద్యాల పట్టణంలో ఉన్నటువంటి ప్రముఖ ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్లే కారణమని వారన్నారు. ఎందుకంటే అడ్మిషన్ల వేటలో అడ్మిషన్లు పోటీలో వివిధ రకాల రూపాల్లో మామకు నచ్చనటువంటి ప్రైవేట్ స్కూల్ పాఠశాల యాజమాన్యాలను ఇబ్బందులు పెట్టడానికి కొంతమంది ప్రైవేట్ స్కూల్ పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థి సంఘాల నాయకులను పావుల వాడుకొని కుల సంఘాలను మత సంఘాలను ప్రాంతీయ సంఘాలను పెంచి పోషించారాని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా నిరంతరం విద్యార్థుల సమస్యల కోసం విద్యారంగ సమస్యలు పరిష్కారం కోసం విద్యారంగ విద్యారంగంలో సమూల మార్పుల కోసం అనంతరం పోరాటాలు చేసి తమ జీవితాల సైతం త్యాగం చేసినటువంటి వామపక్ష విద్యార్థి సంఘాలను అదే సంఘాల ఘాటుకి కట్టేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని వారన్నారు. అంతేకాకుండా నిన్న ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ వారు చేసినటువంటి మీడియా సమావేశంలో చాలామంది కరస్పాండెంట్లు రేకుల షెడ్లలో పాఠశాలలు నిర్వహించేవారు ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా అధిక ఫీజులు వసూలు చేసేవారు, మౌలిక సదుపాయాలు లేని వారు ఆటస్థలం లేనివారు రేకుల షెడ్లలో పాఠశాల నిర్వహించేవారు అధికంగా ఉన్నారని త్వరలో వారి పైన వామపక్ష విద్యార్థి సంఘాలుగా పోరాటం కొనసాగిస్తామని వారు హెచ్చరించారు. మీరు విద్యార్థి సంఘాల పైన విలేకరుల పైన వేలెత్తి చూపించే ముందు రేకుల షెడ్లలో పాఠశాలలు నిర్వహించకుండా అధిక ఫీజులు వసూలు చేయకుండా మౌలిక సదుపాయాలు కల్పించి, అర్హత కలిగినటువంటి స్టాఫ్ ను పెట్టుకొని పాఠశాలలు నిర్వహించాలని కూడా వారు హెచ్చరించారు. కావున నంద్యాల ప్రవేట్ స్కూల్ అసోసియేషన్ వారికి ఒకటే విజ్ఞప్తి చేస్తున్నాం మిమ్మల్ని ఎవరైతే బెదిరించారో వారి పేర్లను బహిర్గతం చేసి ఎస్పీ గారికి కలెక్టర్ గారికి ఫిర్యాదు చేయాలని తెలియజేస్తున్నామన్నారు. మన జిల్లా కలెక్టర్ అన్ని విషయాల పైన సమగ్రంగా అవగాహన కలిగి,ప్రధానంగా ప్రైవేట్అవగాహన కలిగి ఉన్నారని, జిల్లా అభివృద్ధి కోసం ముందుకు అడుగులు వేస్తున్నటువంటి నేపథ్యంలో దొంగలు దొంగలు కలిసి దొంగ దొంగ దొంగ అని అరుస్తున్నటువంటి వంటి ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల ఫీజుల దోపిడీల పైన, మౌలిక సదుపాయాలు కల్పన పైన, రేకుల షెడ్డులలో పాఠశాలలు నిర్వహిస్తున్నటువంటి పాఠశాలల యాజమాన్యాల పైన కచ్చితంగా చర్యలు తీసుకోవాలని మేము కూడా ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేస్తామని కలెక్టర్ చర్యలు తీసుకుంటారని ఆశా భావం వ్యక్తం చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి ఎర్రిస్వామి, నంద్యాల పట్టణ నాయకులు తరుణ్, జిల్లా సహాయ కార్యదర్శి సాహిద్ ,నవీన,హరి,వినయ్,నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## త్వరితగతిన పనులను పూర్తి చేయండి

### విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర



ఏపీ స్టేట్ బ్యూరో- కోటేశ్వరరావు (శుభోదయం న్యూస్): విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర బుధవారం ఉదయం తన పర్యటనలో భాగంగా 23వ డివిజన్ సూర్యారావుపేట నందున్న కమలా నెహ్రూ విమెన్స్ హాస్టల్, మహిళా శిశు బాల సంక్షేమ సదరం ను పరిశీలించారు. హాస్టల్ వద్ద ప్రహరీ కూలిపోయింది అని తెలిసిన వెంటనే అధికారులను గోడ పునః నిర్మించడానికి కమిషనర్ ఆదేశాలు ఇవ్వగా, బుధవారం ఉదయం అధికారులతో వారి కార్యాచరణను విమెన్స్ హాస్టల్ వద్ద స్వయంగా తానే పరిశీలించారు. త్వరితగతిన పనులను పూర్తి చేసి ప్రహరీని పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నిర్మించేటప్పుడు ట్రాఫిక్కు అంతరాయం లేకుండా ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలి అని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో చీఫ్ సిటీ ప్లానర్ జీ వి జీ ఎస్ వి ప్రసాద్, సూపరింటింగ్ ఇంజనీర్ వర్క్స్ పి సత్యనారాయణ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జీ సామ్రాజ్యం, ఇతర ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## మూలే వారి జన్మదిన వేడుకలలో పాల్గొన్న బైరెడ్డి, దారపనేని



ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర (శుభోదయం న్యూస్): మూలే కోటిరెడ్డి, సతీమణి శ్రీదేవి దంపతుల కుమారుడు హైడ్రా పవర్ అధినేత మూలే సురేంద్ర సతీమణి నమ్రత ల కుమార్తె నాగజైనిక రెడ్డి మొదటి జన్మదిన వేడుకలు విజయవాడలోని కానూరు లోని వారి స్వగృహంలో బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ జన్మదిన వేడుకలలో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో అధ్యక్షులు బైరెడ్డి జయ రామిరెడ్డి పాల్గొని చిరంజీవి నాగ జైనికా రెడ్డి ని అక్షింతలు వేసి ఆశీర్వదించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జైనికా రెడ్డి తాత ఎం కొండారెడ్డి, అమ్మమ్మ శివకుమారి మనవరాలి జన్మదిన వేడుకలలో పాల్గొని అక్షింతలతో నాగజైనికా రెడ్డిని ఆశీర్వదించారు. ఈ జన్మదిన వేడుకలలో వెంకటేశ్వర్ రెడ్డి, పోలు సుధాకర్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, కృష్ణారెడ్డి, మూలే సురేంద్ర మిత్ర బృందం, బంధుమిత్రులు శ్రేయోభిలాషులు పాల్గొని నాగ జై నికా రెడ్డిని అక్షింతలతో ఆశీర్వదించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## పొగాకు రైతులకు

### అటవీ జాతి మొక్కల పంపిణీ - అవగాహన కార్యక్రమం!



టంగుటూరు మండల రిపోర్టర్ వెంకటేశ్వర్లు (శుభోదయం న్యూస్) :- మండల పరిధిలో ఆలకూరపాడు గ్రామంలోని పొగాకు బ్యార్నీల రైతులకు అటవీ మొక్కల పంపిణీ కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం గురించి టంగుటూరు పొగాకు బోర్డు వేలం నిర్వహణ అధికారి ఏ శ్రీనివాసరావు మాట్లాడుతూ పొగాకు బ్యార్నీలు కలిగిన రైతులు బ్యార్నీల్లో ఇంధనం కొరకు స్వయంగా కడప ఉత్పత్తి చేసుకునేందుకు అటవీ మొక్క జాతులైన నేరేడు మారేడు టేకు ఉసిరి మొక్కలను తామే స్వయంగా పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఒక బ్యార్నీలో క్యూరింగ్ కి ప్రతి రైతు ప్రతి సీజన్ కు 30 నుంచి 40 టన్నుల కలపను ఇంధనంగా వాడడం వల్ల వాతావరణంపై విపరీతమైన ఒత్తిడి పడుతుందని దాన్ని నివారించే క్రమంలో ప్రతి బ్యార్నీ పరిధిలో ప్రతి ఒక్క రైతు పది మొక్కలను తప్పనిసరిగా నాటాలని రైతులకు సూచించడం జరిగిందన్నారు. అదేవిధంగా గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మొక్కలు అడవులు పర్యావరణ ప్రాముఖ్యత వాటి సంరక్షణ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బోర్డు సిబ్బంది రైతులు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు వారి సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.




## నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యం ఇవ్వాలి




రాష్ట్ర ప్రభుత్వం నామినేటెడ్ పదవుల కేటాయింపుల్లో మాదిగలకు ప్రాధాన్యం ఇవ్వాలని మాదిగ హక్కుల దండోరా (ఎంఎస్ఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు రేగుంట సునిల్ మాదిగ అన్నారు.ప్రెస్ క్లబ్లో ఎంఎస్ఎఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు డాక్టర్ పెరుమాళ్ళ రామకృష్ణతో కలిసి బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. చెవెళ్ళ డిక్లరేషన్ హామీలను నెరవేర్చాలన్నారు.మాదిగలు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచారన్నారు. లెదర్ పార్కులకు నిధులు కేటాయించాలని, డిసెంబరులోగా కార్పొరేషన్కు చైర్మన్ను నియమించాలన్నారు. ఎల్కంటి జనార్ధన్ మాదిగ, జిల్లా అధ్యక్షుడు కడారి రమేష్ మాదిగ, నాయకులు వడ్లకొండ సంజీవ్, అటకపురం సమ్మయ్య, కొప్పర్తి రాజం, పురుషోత్తం, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయులకు కమిషన్ వీడియోకాన్ఫరెన్స్



పుల్లలచెరువు, మండలం రిపోర్టర్ - లక్ష్మణ్ (శుభోదయం న్యూస్): పుల్లలచెరువు మండలకేంద్రం లోమండల విద్యాకార్య లయం నందు బుధవారం మండల విద్యాశాఖ అధికారుల బి సామ్యూల్ జాన్ ,ఎం . జె ఇందిరా ప్రసాద్ ఆధ్వర్యంలో ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు కమిషన్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ వారి వీడియో కాన్ఫరెన్స్ జరిగినది. ఈ వీడియో కాన్ఫరెన్స్ నందు భవిష్యత్ లో దేశం లోని అందరు విద్యార్థులకూ ఒక్కొకరికి ఒక ప్రత్యేక గుర్తింపు సంఖ్యను కేటాయించాలని భారత ప్రభుత్వం నిర్ణయించింది. అదే ( ఆటోమేటెడ్ పెర్మనెంట్ అకాడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ ). దీనిని సక్రమంగా పూర్తి చేయడం కోసం అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కృషి చేయాలని తెలియజేసారు. స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలను మరింత సమర్ధవంతంగా, ప్రభావవంతంగా నిర్వహించడం కోసం చేపట్టిన క్లస్టర్ రీ ఆర్గనైజేషన్ ను పూర్తి చేయాలి.నవంబర్ 14 న "పిల్లల బంగారు భవిష్యత్తు కోసం..బడి వైపు ఒక అడుగు" అన్న నినాదంతో 'మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్'ను అన్ని పాఠశాలల్లో నిర్వహించాలి. ఈ మీటింగ్ కు హాజరయే తల్లులకు ముగ్గుల పోటీలు, తండ్రులకు తాడు లాగుడు పోటీలు నిర్వహించాలి. పిల్లల విద్యాపరమైన ప్రగతిని వారికి నివేదించాలి. పాఠశాల అభివృద్ధిలో తల్లిదండ్రుల పాత్ర అత్యంత గణనీయమైనదని, వారు పాఠశాలకు అత్యంత గౌరవనీయులు, ముఖ్యమైన వారని తెలియజేయాలి.ఈ కార్యక్రమంలో మార్కాపురం డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి ఎ.చంద్ర మౌలేశ్వరరావు గారు, మండల విద్యాశాఖ అధికారులు బి .శామ్యూల్ జాన్ ,యం.జె.ఇందిరా ప్రసాద్ ,ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వై.శ్రీనివాసరెడ్డి,డి వి జె.ప్రసాద్, మాధవి పుష్పాణి ,రాఘవయ్య, బయన్న, సూర్యనారాయణ, ప్రకాష్ వాణి ,యం.శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.



## ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించిన ఎస్ఐ నాగమల్లేశ్వరరావు!



టంగుటూరు మండలం రిపోర్టర్ - వెంకటేశ్వర్లు (శుభోదయం న్యూస్) :- టంగుటూరు ఎస్ఐ నాగమల్లేశ్వరరావు బుధవారం స్థానిక పోతుల చెంచయ్య మెమోరియల్ జూనియర్ కళాశాలను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. కళాశాల విద్యార్థినిల పట్ల ఎవరైనా అసభ్యకరంగా ప్రవర్తించినట్లయితే స్వయంగా తనకి ఫోన్ చేసి తమ సమస్యలను చెప్పుకోవచ్చునన్నారు. మీ ఫోన్ కాల్ కి స్పందించి తక్షణమే మీ సమస్య ఉన్న ప్రాంతానికి హాజరవుతామన్నారు. అదేవిధంగా విద్యార్థులకు కళాశాలలో సెల్ ఫోన్లు మోటార్ సైకిళ్లకు అనుమతి లేదని అలా ఎవరైనా కనిపిస్తే వారి పట్ల చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా కళాశాల సిబ్బంది ఎస్ఐ నాగమల్లేశ్వరరావును శాలువా పుష్పగుచ్ఛాలతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.



## అర్ధరాత్రి అక్రమరేషన్ పై పంజా విసిరిన సబ్ కలెక్టర్

### 3 టన్నుల బియ్యంతో వెళ్తున్న లోడుపై మెరుపు దాడి చేసిన మార్కాపురం సబ్ కలెక్టర్




ఎర్రగొండపాలెం, నియోజకవర్గం ఇంచార్జి - కాకర్ల కోటయ్య (శుభోదయం న్యూస్): ఎర్రగొండపాలెం మండలంలోని అమాన్ గుడిపాడు గ్రామం నుంచి బుధవారం రాత్రి సమయంలో రేషన్ బియ్యం అక్రమంగా సరఫరా చేసే సమయంలో మాటేసి మరి మూడు టన్నుల పైగా అక్రమముగా ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని ప్రకాశం జిల్లా మార్కాపురం సబ్ కలెక్టర్ పట్టుకున్నారు. పక్కా గా వచ్చిన సమాచారం మేరకు ప్రకాశం జిల్లా ఎర్రగొండపాలెం నియోజకవర్గం పరిది లోని కుంట వద్ద నుండి తమిళనాడు రాష్ట్ర బంగారుపేట కు అక్రమముగా తరలిస్తున్న మూడు టన్నుల పై చిలుకు రేషన్ బియ్యాన్నీ మార్కాపురం సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట నాగ త్రినాధ్ తో పాటు బెస్తవారీపేట ఏం ఆర్ ఓ జితేంద్రతో కలిసి చాక చక్యంతో దాడులు పట్టుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వాహనాన్ని అక్రమ బియ్యం రవాణా చేస్తే ఉపేక్షించేది లేదని అన్నారు. ఈ దాడీలో కంభం మండల వి ఆర్వో లు పీర్ సా, వెంకటేశ్వర్లు,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా పంచాయతీ అధికారి

### ఆదేశాలతో గ్రామ మహిళలకు చెత్త బుట్టలు పంపిణీ : పంచాయతీ సెక్రెటరీ శివయ్య



సిద్ధవటం, మండల విలేకరి - జాకీర్ హుస్సేన్ ( శుభోదయం న్యూస్): జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాల మేరకు సిద్ధవటం,మండలం, టక్కోలి గ్రామపంచాయతీ బీసీ కాలనీలో 25 మంది మహిళలకు జిల్లా పంచాయతీ అధికారి రాజ్యలక్ష్మి ఆదేశాల మేరకు చెత్త బుట్టలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా బుధవారం గ్రామ పంచాయతీ సెక్రెటరీ శివయ్య మాట్లాడుతూ చెత్త సేకరణలో భాగంగా జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాలతో చెత్త బుట్టలు గ్రామ మహిళలకు పంపిణీ చేశామని గ్రామంలో ప్రతిరోజు ఉదయం గ్రామాల్లో హరిత రాయబారులు తీసుకువచ్చే గ్రీన్ అంబాసిడర్ వాహనంలో,పొడి చెత్త, ఎండు చెత్త, వేరువేరుగా చేసి వాహనంలో వేయాలని గ్రామ ప్రజలకు తెలియజేశారు గ్రామాలు పరిశుభ్రంగా పెట్టుకోవాలని తెలియజేశారు, రాత్రివేళ గ్రామాల్లో విద్యుత్ దీపాల సమస్యలు ఉంటే తెలియజేయాలని ఆయన అన్నారు రాజంపేట పార్లమెంట్ కార్యదర్శి నాగ ముని రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో గ్రామ పంచాయతీలు గ్రామ సర్పంచులు ఆధ్వర్యంలో అభివృద్ధి చెందే విధంగా మా రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటుందని వైసీపీ ప్రభుత్వంలో సర్పంచులకు ఎలాంటి అధికారం లేదని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పోలు బోయిన లక్ష్మీదేవి గ్రామ మహిళలు పాల్గొన్నారు.

## పలు సమస్యలపై మంత్రికి వినతిపత్రం సమర్పించిన కుప్పాల



సిద్ధవటం, మండల విలేకరి - జాకీర్ హుస్సేన్ ( శుభోదయం న్యూస్): రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాదును, బుధవారం, రాష్ట్రపంచాయతీ రాజ్ ఛాంబర్ ఆర్గనైజర్ సెక్రెటరీ కుప్పాల వెంకటసుబ్బయ్య ఏపీ సచివాలయంలో కలిసి సిద్ధవటం మండల భూ సమస్యలపై వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని పలు గ్రామాల్లో గత వైసీపీ ప్రభుత్వంలో నిరుపేదల ఇళ్లస్థలాలు భూములు ప్రభుత్వాన్ని అడ్డం పెట్టుకొని అన్యాక్రాంతం చేశారని వాటిపై సమగ్ర విచారణ జరిపించాలని ఆయన అన్నారు,

## కాలినడకతో దేశాన్ని చుట్టి రావాలన్నది నా లక్ష్యంచెడు వ్యసనాల నుంచి యువతను మేల్కొల్పడం నా ధ్యేయం : పాదయాత్రికుడు నగేష్



ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర (శుభోదయం న్యూస్): భారతదేశాన్ని కాలినడకతో చుట్టి రావాలన్నది తన లక్ష్యమని, చెడు వ్యసనాల నుంచి యువతను మేల్కొల్పడం తన ధ్యేయమని విజయవాడకు చెందిన నగేష్ పేర్కొన్నారు. పాదయాత్రలో భాగంగా బుధవారం పామూరు చేరుకున్న ఆయన మాట్లాడుతూ భారతదేశ పాదయాత్ర లక్ష్యమని ఓకే సారి కాకుండా కొన్ని భాగాలుగా నడుస్తున్నానని నడిచేటప్పుడు ప్రతి పది కిలోమీటర్లకు కొన్ని విత్తనాలు నాటి పర్యావరణాన్ని కాపాడడానికి తన వంతు ప్రయత్నం చేస్తున్నామని పాదయాత్ర క్రమంలో ప్రజల చూపిస్తున్న అభిమానం మరువలేనిదన్నారు. భారతదేశమంతా పాదయాత్ర చేయాలని మొదటి విడతగా విజయవాడ నుండి చెన్నై వెళ్లానని, రెండో విడతగా విజయవాడ నుంచి పూరి వెళుతున్నానని అందులో భాగంగా బుధవారం సాయంత్రం పామూరు చేరుకున్నట్లు తెలిపారు. పామూరులో పలువురు అభిమానులు స్వాగతం పలకడం సంతోషం కలిగించిందని అన్నారు. వాతావరణం కలిసి రాకపోవడంతో విశ్రాంతి తీసుకుని బుధవారం పామూరు నుండి కనిగిరి చేరుకుంటానన్నారు. ఎప్పటికప్పుడు తన పాదయాత్ర సమాచారం సోషల్ మీడియా ద్వారా అభిమానులు స్నేహితులు తెలుసుకొని తనకు అభినందనలు తెలుపుతున్నారని అన్నారు. ఈ పాదయాత్ర ద్వారా దేశంలోని పలు భాషలను తెలుసుకొని, వివిధ ప్రాంతాల ప్రజలను కలుసుకొని వారి జీవన విధానాన్ని పండే పంటలను తెలుసుకోవడం జరిగిందని అన్నారు. ఈ పాదయాత్ర ద్వారా ఎంతమంది అభిమానులను సంపాదించుకున్నానని అన్నారు.

## గత భూ రీ సర్వేలో జరిగిన అవకతవకలపై తాసిల్దార్ అర్జీల స్వీకరణ!



టంగుటూరు మండల రిపోర్టర్ - వెంకటేశ్వర్లు (శుభోదయం న్యూస్): బీ- మండల పరిధిలోని ఎం నిడమూరు గ్రామంలో టంగుటూరు మండల తాసిల్దార్ ఆంజనేయులు ఆధ్వర్యంలో గ్రామ సదస్సు జరిగింది. గత భూ రీ సర్వేలో జరిగిన తప్పుల సవరణపై అర్జీల స్వీకరణ జరిగింది. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున రైతులు పాల్గొని తమ సమస్యలకు సంబంధించిన అర్జీలను అధికారులకు సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా తాసిల్దార్ ఆంజనేయులు మాట్లాడుతూ ఈ సమస్యలకు పరిష్కారం 20 రోజుల్లో అవుతుందని రైతులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిటి మాధవి ఆర్ఐ హనుమంతరావు మండల సర్వేర్ నందయ్య గ్రామ విఆర్ఓ మహేష్ గ్రామ సర్వేయర్ ప్రసన్న వివిధ రాజకీయ పార్టీలకు సంబంధించిన నాయకులు ప్రజలు పాల్గొనడం జరిగింది.

## పోలీసు అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా వ్యాసరచన పోటీలు



సిద్ధవటం, మండల విలేకరి - జాకీర్ హుస్సేన్ (శుభోదయం న్యూస్): మండల కేంద్రమైన సిద్ధవటం పోలీస్ స్టేషన్లో మండల ఎస్సై చిరంజీవి బుధవారం పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సైబర్ క్రైమ్ నివారించడంపై యువత పాత్ర ఉండాలని పోలీసుల అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా గురువారం 24 వ తేదీన జిల్లా పరిషత్ హై స్కూల్లో 9,10, తరగతుల చదివే విద్యార్థిని, విద్యార్థులచే వ్యాసరచన , వ్యక్తిత్వ కాంపిటీషన్ పోటీలు స్కూల్ యాజమాన్యంతో కలిసి కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. పోటీలలో విజేతలుగా ముగ్గురిని ఎంపిక చేసి కడప జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకెళ్తామని ఎస్సై చిరంజీవి తెలిపారు.

## పవర్ లూమ్స్ మగ్గాల కార్మికుల కోసం... కొత్త ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు: ఏఈ కొండారెడ్డి




ధర్మవరం, నియోజకవర్గం ఇంచార్జ్ - గోవర్ధన్ రెడ్డి (శుభోదయం న్యూస్): శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం పట్టణంలోని రామ్ నగర్ లో ఉన్న అసిస్టెంట్ ఎగ్జిట్ ఇంజనీర్ డిస్ట్రిబ్యూషన్ ధర్మవరం వారి కార్యాలయం వద్ద పవర్ లూమ్స్ మగ్గాల కార్మికులు కొన్ని సంవత్సరాల నుంచి పవర్ లూమ్స్ మగ్గాలపై పని చేస్తూ జీవనం సాగిస్తున్నారు అయితే పవర్ లూమ్స్ మగ్గాలకి రాంనగర్ ట్రాన్స్ ఫార్మర్ ఓవర్ లోడ్ కావడంవల్ల ప్రతిరోజు ఫ్యూజ్ లు పోవడం జరుగుతున్నది అయితే ఈ సమస్య మాకు గత మూడు సంవత్సరాలుగా చాలా ఇబ్బందులు పడుతున్నాం అదేవిధంగా ధర్మవరం పట్టణంలో నివసిస్తున్న చాలామందికి ఎలక్ట్రానిక్ వస్తువులు కాలిపోవడం జరుగుతున్నది దయచేసి మాకు ఇంకో కొత్త ట్రాన్స్ ఫార్మర్ నీ వేయవలసిందిగా ఏ ఈ కొండారెడ్డి నీ కోరడం జరిగింది వీటిపై స్పందించిన ఏఈ కొండారెడ్డి మాట్లాడుతూ ఈ సమస్య మా దృష్టికి రావడం వల్ల 2021వ సంవత్సరంలోనే కొత్త లైన్లు లాగడం జరిగింది ట్రాన్స్ ఫార్మర్ ఫిట్ చేయడానికి ప్లేస్ కూడా చూడడం జరిగింది కానీ కొంతమంది స్థలం ఓనర్ అబ్జెక్షన్ చేయడం వల్ల ఆ సమస్యను పరిష్కరించలేకపోయాం ఈ రోజు పవర్ లూమ్స్ మగ్గాలు నేత కార్మికులు సమస్యను మా దృష్టికి తీసుకురావడం జరిగింది వీరి సమస్యను వెంటనే పరిష్కరించడం జరిగింది అని ఏ ఈ కొండారెడ్డి అన్నారు అనంతరం పవర్ లూమ్స్ మగ్గాల కార్మికులు జయరాం మీడియాతో మాట్లాడుతూ రాంనగర్ పవర్ లూమ్స్ మగ్గాలకి %ూ%9/6 ట్రాన్స్ ఫారమ్స్ ఓవర్ లోడ్ అయినందువల్ల ప్రతిరోజు ఫ్యూజ్ లు ఎగిరిపోయి పవర్ లూమ్స్ కార్మికులు చాలా ఇబ్బంది పడుతున్నాం అని ఈ సమస్యపై ఏ ఈ కొండారెడ్డి నీ కలిసి వినత పత్రం ఇవ్వడం జరిగింది ఆయన మా పట్ల సహృదయంతో స్పందించి మా సమస్యకు పరిష్కారం దిశగా ఇక్కడ మాకు ఒక అడిషనల్ డిపి ని ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చారు దానికి సంబంధించిన స్థలం ఓనర్ కూడా సానుకూలంగా స్పందించడంతో సమస్య పరిష్కారమైనదిమా సమస్య పరిష్కరించినందుకు పవర్ లూమ్స్ మగ్గాల కార్మికుల తరపున ఏ ఈ కొండారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని పవర్ లూమ్స్ కార్మికులు తెలియజేశారు.

## మానవ హక్కుల సంఘం మహిళా కమిటీ ఎంపిక



ఖమ్మం, జిల్లా ప్రతినిధి - వేల్పుల మురళి (శుభోదయం న్యూస్) : మానవ హక్కుల సంఘం మహిళా విభాగాన్ని జాతీయ చైర్మన్ శ్రీనివాసరావు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో రోజు రోజుకు మహిళలపై జరుగుతున్న లైంగిక దాడులు , వేధింపులు మరియు పెరిగిపోతున్న మత్తు పదార్థాల వినియోగన్ని అరికట్టేందుకు ప్రభుత్వ సహకారంతో మానవ హక్కుల సంఘం కూడా ఉంటుందని అన్నారు . ఈ సందర్భంగా మానవ హక్కుల సంఘం మహిళా విభాగాన్ని ఆయన ఎంపిక చేసి ప్రకటించారు . జిల్లా చైర్మన్ గా మాదినేని లక్ష్మి , అధ్యక్షురాలిగా దామ స్వరూప , కార్యదర్శిగా చింతల సుజాత ను ఎంపిక చేయడంతో పాటు దక్షిణ భారత దేశ కమిటీ కూడా ప్రకటించారు . దక్షిణ భారత దేశ చైర్మన్ గా కనకబండి విజయలక్ష్మి , వైస్ చైర్మన్ గా పరిమి అనంతలక్ష్మి , సహాయ కార్యదర్శి గా కనగంటి నాగమణి , రాష్ట్ర చైర్మన్ గా చావా శాంతి , సహాయ కార్యదర్శిగా మాలోజి ప్రేమ కుమారి లను ఎంపిక చేశారు . నూతనంగా ఎంపికైన మహిళా సంఘం నేతలు మాట్లాడుతూ మాపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను శక్తి వంచన లేకుండా , తనపర భేదాలు లేకుండా ఎల్లప్పుడూ దేశంలో జరుగుతున్న అన్యాయాలపై , మహిళపై జరుగుతున్న దాడులపై పోరాడుతామని తెలిపారు.

## రాంపెక్స్ కార్మికులకు మెరుగైన వేతన ఒప్పందం





జిన్నారం, (శుభోదయం న్యూస్) : బొల్లారం పారిశ్రామికవాడలోని ర్యాంపెక్స్ పరిశ్రమ కార్మికులకు రాష్ట్ర కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో 9,100/- రూపాయల మెరుగైన వేతన ఒప్పందాన్ని కుదిర్చారు. ఈ మేరకు బుధవారం ఒప్పంద పత్రాలను కార్మిక శాఖ అధికారి రవీందర్ సమక్షంలో పరిశ్రమ కార్మికులకు అందజేశారు. కార్మిక సంక్షేమానికి కృషి చేస్తున్న నాయకులు వరప్రసాద్ రెడ్డికి పరిశ్రమ కార్మికులు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం పరిశ్రమ కార్మికులు కార్మిక శాఖ అధికారి రవీందర్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమ కార్మికులు కాలి రాజు, సంపత్ , కొండల్ రెడ్డి, ప్రసాద్, జితేందేర్ సింగ్, శ్రీనివాసులు, సుంకన్న, వెంకటేష్, పరిశ్రమ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## వీధి కుక్కల దాడుల్లో గొర్రెలు మృతి చెందడం బాధాకరం

### సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ బీఆర్ఎస్ రాష్ట నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి



గుమ్మడిదల, (శుభోదయం న్యూస్): వీధి కుక్కల దాడుల్లో గొర్రెలు మృతి చెందడం చాలా బాధాకరమైన విషయమని రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ఆవేదన చెందారు. సంబంధిత రైతుకు పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేస్తూ అండగా ఉంటామని భరోసా కల్పించారు. గుమ్మడిదల మండల కేంద్రానికి చెందిన తూపతి కృష్ణ గొర్లకోటంపై మంగళవారం అర్ధరాత్రి సమయంలో వీధి కుక్కలు తీవ్రంగా



దాడి చేయగా 12 గొర్రెలు మృత్యువాత పడ్డాయి. మరికొన్ని గొర్రెలకు తీవ్రంగా గాయాలు అయ్యాయి. స్థానికుల ద్వారా సమాచారాన్ని తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి మండల వెటర్నరీ డాక్టర్ అరుణ స్థానిక నాయకులతో కలిసి బాధిత రైతును పరామర్శించారు. రైతుకు అండగా ఉంటామని భరోసా కల్పిస్తూ పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ గుమ్మడిదల మండల పరిధిలోని గ్రామాల్లో ఏ వీధి కుక్కల దాడి తీవ్రంగా నెలకొందని అన్నారు. గతంలోనూ కానుకుంట మంబాపూర్ గుమ్మడిదల తదితర గ్రామాల్లో వీధి కుక్కల దారులో మనుషులు గాయపడడమే కాక పదుల సంఖ్యలో పశువులు మృతి చెందాయని ఆవేదన చెందారు. ఈ విషయాన్ని ఇప్పటికే పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ అధికారులు స్పందించి ఈ వీధి కుక్కల బెడద నుండి గ్రామాలను రక్షించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.గ్రామ మాజీ సర్పంచ్ చిమ్మాల నరసింహారెడ్డి, మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, సొసైటీ చైర్మన్ నంద్యాల విష్ణువర్ధన్ రెడ్డి, సంజీవరెడ్డి రామక్కపేట నారాయణరెడ్డి వెంకట్ రామ్ రెడ్డి సూర్యనారాయణ ఆంజనేయులు యాదవ్ నల్తూరి యాదగిరి సిజిఆర్ ట్రస్ట్ సభ్యులు బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీలో పెట్టుబడులకు కొరియా సంస్థల ఆసక్తి



అమరావతి: రాష్ట్రంలో పెట్టుబడుల ఆకర్షణ, ఉపాధి కల్పనే లక్ష్యంగా విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేశ్ ముందుకు సాగుతున్నారు. సీఎం చంద్రబాబు సమర్థ నాయకత్వంపై విశ్వాసంతో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు దక్షిణ కొరియాకు చెందిన పలు సంస్థలు ఆసక్తి చూపిస్తున్నాయి.చెన్నైలోని కొరియా కాన్సులేట్ జనరల్ కిమ్ చాంగ్ యన్‌తో పాటు కొరియన్ ఎగ్జిమ్ బ్యాంక్ ఈడీసీఎఫ్ ఆపరేషన్స్ డిపార్ట్‌మెంట్-2 డైరెక్టర్ జనరల్ కెవిన్ చోయ్, ఎగ్జిమ్ బ్యాంక్ ఎన్డీఆర్వో ముఖ్యప్రతినిధి జంగ్ వాన్ రియా, కొరియా ఇంటర్నేషనల్ కో-ఆపరేషన్ ఏజెన్సీ డైరెక్టర్ చాంగ్ వూ చాన్ సచివాలయంలో మంత్రి లోకేశ్‌తో సమావేశమయ్యారు. పెట్టుబడులకు గల అవకాశాలపై చర్చించారు.రాష్ట్రంలో చేపడుతున్న పలు మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు సహకారం అందించేందుకు ఎగ్జిమ్ బ్యాంక్ సంసిద్ధత వ్యక్తం చేసింది. రాష్ట్రంలో పెట్టుబడుల అనుకూల వాతావరణం కోసం ప్రభుత్వం చేపడుతున్న చర్యలు, అందిస్తున్న రాయితీలను ఈ సందర్భంగా ఎగ్జిమ్ బ్యాంకు ప్రతినిధులకు మంత్రి లోకేష్ వివరించారు. పరిశ్రమలకు త్వరితగతిన అనుమతుల మంజూరు కోసం ఈడీబీని పునరుద్ధరించామన్నారు. ఏపీ అభివృద్ధిలో కొరియా సంస్థలు భాగస్వామ్యం కావాలని ఈ సందర్భంగా కోరారు.

## వనదుర్గమ్మ హుండీ ఆదాయం రూ.39 లక్షలు



పాపన్నపేట, (శుభోదయం న్యూస్) : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గమ్మ ఆలయం.బుధవారం గోకుల్ షెడ్ లో ఆలయ ఈఓ చంద్రశేఖర్,సిబ్బంది,కరీంనగర్ అన్నమయ్య సేవా సమితి



సభ్యుల ఆధ్వర్యంలో ఆలయ హుండీల లెక్కింపు చేపట్టారు.కాగా 83 రోజులకు గాను రూ.39 లక్షల 91 వేల 361 రూపాయల ఆదాయం సమకూరింది.ఈసందర్భంగా దేవాదాయ శాఖ సహాయ కమిషనర్,హుండీ ఇంచార్జ్ సుధాకర్ రెడ్డి,ఆలయ సిబ్బంది లక్ష్మీనారాయణ,సూర్య శ్రీనివాస్,ప్రతాప్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## దేశ సమాజ భద్రత శ్రేయస్సు కోసం పనిచేసి అమరులైన పోలీస్ త్యాగాలను మరవలేనివి

### ధర్మవరం టూ టౌన్ సిఐ రెడ్డప్ప



ధర్మవరం, నియోజకవర్గం ఇంచార్జ్ గోవర్ధన్ రెడ్డి (శుభోదయం న్యూస్) :దేశ సమాజ భద్రత శ్రేయస్సు కోసం పనిచేసే అమరులైన పోలీస్ త్యాగాలను మరువలేనివని టూటౌన్ సిఐ రెడ్డప్ప తెలిపారు.ఈ సందర్భంగా పోలీస్ అమర వీరుల స్మారక ఉత్సవాలు కార్యక్రమాలలో భాగంగా మూడవ రోజు ధర్మవరం పట్టణంలోని కొత్తపేటలో గల ఎస్సీఎస్ మున్సిపల్ ప్రభుత్వ పాఠశాలలో అమర వీరుడు బిల్లే గణేష్ సంస్మరణ సంతాప సభ నిర్వహించారు. జిల్లా ఎస్పీ వి.రత్న ఐపీఎస్ ఆదేశాలతో నిర్వహించారు.ధర్మవరం మండలంలోని గుట్ట కింద పల్లి గ్రామానికి చెందిన అలివేలమ్మ లేట్ శ్రీనివాసులు కుమారుడైన బిల్లే గణేష్ 2013 సంవత్సరంలో ఏపీఎస్పి కానిస్టేబుల్ గా మంగళగిరిలో ట్రైనింగ్ పొందారు. అనంతరం అన్నమయ్య జిల్లా సుండుపల్లి సమీపంలోని విధులు నిర్వహిస్తూ ఎర్రచందనం స్మగ్లర్లు పట్టుకునే నేపథ్యంలో వారి దాడిలో మరణించారు అని తెలిపారు. బిల్లే గణేష్ చిత్రపటాన్ని ఉంచి, పూలమాలవేసి, సంస్మరణ సంతాప సభను ద్వారా శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమానికి అమరులైన బి ల్లే గణేష్ భార్య అనూష, వారి తల్లి అలివేలమ్మ లు విచ్చేశారు. వారిచేత

**చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు**

ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ దేశ రక్షణ భద్రత కోసం ఎంతోమంది పోలీసులు అమరులయ్యారని వారి త్యాగాలను మనమందరం ఈరోజు స్మరించుకుంటూ మన ప్రాంతానికి చెందిన అమర కానిస్టేబుల్ బిల్లే గణేష్ కూడా విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించారని, వారిని ఈ సంతాప సభ ద్వారా స్మరించుకుంటు నివాళులర్పించారు. విధి నిర్వహణలో అమరులైన పోలీసుల యొక్క త్యాగాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మావతి, 14వ బెటాలియన్ సీఐ. ప్రదీప్ కుమార్, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మధు, లయన్స్ క్లబ్ అధ్యక్షులు వేణుగోపాల్, నాగేంద్ర, బిల్లే గణేష్ వారి కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు,పలువురు ప్రముఖులు పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి భరోసా కల్పిస్తూ ఏటువంటి సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని పోలీస్ శాఖ ఎప్పుడు మీకు అండగా ఉంటుందని తెలిపారు.

## అదుపుతప్పి లోయలో పడ్డ బస్సు



ఉమ్మడి అనంతపురం జిల్లా బ్యూరో" నరేంద్ర "(శుభోదయం న్యూస్): కదిరి నుంచి పులివెందులకు వెళ్తున్న ఆర్టీసీ బస్సు తలుపుల మండలం పరిధి దాటాక ఎదురుగా వస్తున్న వాహనాలు తప్పించబోయి ఆర్టీసీ బస్సు అదుపుతప్పి 30 అడుగుల లోతు గల లోయలో పడిపోయింది.ఈ ప్రమాదంలో 20 మందికి గాయాలు, ఇద్దరు పరిస్థితి విషమంగా ఉంది.అటువైపుగా వెళ్తున్న వాహనదారులు వెంటనే స్పందించి అమ్మెట్ కి ఫోన్ చేసి క్షతగాత్రులను పులివెందుల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తలుపుల మండలం కన్వీనర్ ముబారక్, తలుపుల మండలం మాజీ కమిటీ చైర్మన్ భార్గవ్ రెడ్డి. తలుపుల నాయకులు జయచంద్ర తదితరులు,బస్సు యాక్సిడెంట్ జరిగిన విషయాలు తెలుసుకొని వారు వెంటనే హుటాహుటిన బయలుదేరి పులివెందుల ప్రభుత్వ ఆసుపత్రికి వెంటనే వెళ్లి అక్కడ డాక్టర్లు తో కలసి వారితో మాట్లాడి ప్రమాదానికి గురైన ప్రయాణికులకు ఎలా ఉందో తెలుసుకున్నారు. అలాగే ప్రయాణికులను పరామర్శించి మేము మీకు తోడుగా,బ్ అండగా ఉంటామని వారికి ధైర్యం ఇవ్వడం జరిగింది.

## పోలీస్ కంట్రోల్ రూమ్ ను

## ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా



నంద్యాల, మండల రిపోర్టర్ మోహన్ (శుభోదయం న్యూస్ ): నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ అధిరాజ్ సింగ్ రాణా నేడు నంద్యాల పట్టణంలోని రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ వద్ద గల పోలీస్ కంట్రోల్ రూమ్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కంట్రోల్ రూమ్ కు అనుసంధానం చేయబడిన సుమారు 250 కెమెరాలు పనితీరును అడిగి తెలుసుకుని బృహస్పతి కెమెరాలను



పరిశీలించారు.అనంతరం కంట్రోల్ రూమ్ ఇన్స్పెక్టర్ తో మాట్లాడుతూ పట్టణంలోని కెమెరాలు పనితీరు నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండి మీ సిబ్బందిని ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పట్టణంలోని ఈ కెమెరాల వల్ల నేర నియంత్రణకు మరియు శాంతిభద్రతల పరిరక్షణకు ఇవి ఎంతగానో ఉపయోగపడతాయని,సిబ్బంది 24 / 7 అందుబాటులో ఉంటూ ఎక్కడైనా అనుకోని సంఘటనలు జరిగినప్పుడు అప్రమత్తంగా ఉంటూ అక్కడున్న పోలీస్ వారిని అప్రమత్తం చేయాలని ఆదేశించారు.ఈ కెమెరాలు ముఖ్యమైన కూడళ్ళు ప్రధాన రహదారులలో మాత్రమే కాకుండా పట్టణంలోని అపార్ట్మెంట్ లకు, వ్యాపార సముదాయాలకు, పట్టణ శివారు ప్రాంతాలలో కూడా ఏర్పాటు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని %జజ% కెమెరాల ప్రాముఖ్యతను ఎక్కడున్నా సిబ్బందికి తెలియజేశారు.

## రామగుండంకు పూర్వ వైభవం తీసుకొస్తా : ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



రామగుండం మండలం రిపోర్టర్ - తిరుపతి, (శుభోదయం న్యూస్) : రామగుండం నియోజకవర్గ ప్రజల చిరకాల కోరిక రిజిస్ట్రేషన్ కార్యాలయంఈరోజుతో నెరవేరిందనిరామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ అన్నారు. బుధవారం రామగుండం పట్టణం రైల్వే స్టేషన్ ఏరియా పాత ఎంపీపీ కార్యాలయ భవనంలో సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని ప్రారంభించి మాట్లాడారు.రామగుండం కార్పొరేషన్ పల్లెలోని ప్రజలు వారి కమర్షియల్ భూములు ఇతర అవసరాల కోసం పెద్దపల్లికి వెళ్లాల్సి వచ్చేదని ఇకనుంచి ఈ




కార్యాలయంలోనే ఎలాంటి శ్రమ లేకుండా వారి పనులు పూర్తవుతాయని క్రయ విక్రయ భూములకు ఈ కార్యాలయం కేంద్ర బిందువుగా ఉంటుందనిఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ అన్నారు. రామగుండం పట్టణంలోనే నైజాం సర్కార్యం లో కార్యాలయం ఈ ప్రాంతంలో ఉండేదని తదనంతరం ఎమ్మార్వో ఎంపీడీవో కార్యలయాలు పనిచేసేయనిగత కొంతకాలంగా మండల వ్యవస్థ ఫలితంగా పాలకుర్తి మండలాలు రావడంతో ఎంపీడీవో కార్యాలయాలు మరుగున పడ్డాయని గుర్తు చేశారు. తిరిగి సబ్ రిజిస్టర్ కార్యాలయం పాత ఎంపీడీవో కార్యాలయంలో ప్రారంభించడంతో పూర్వ వైభవం సంతరించుకోబోతుందని అందుకు సంతోషంగా ఉందనిఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ అన్నారు. రామగుండంలో 8 00 సామర్థ్యం గల నూతన విద్యుత్ ప్లాంట్ తెస్తున్నామని సంబంధించిన ప్రక్రియ దగ్గర పడిందని అన్నారు. రామగుండం నియోజవర్గంలోపట్టణాలు పల్లెల్లో ప్రజలకు ప్రజల అభివృద్ధితో పాటు వారి సమస్యల పరిష్కారంలో ప్రతినిత్యం శ్రమిస్తున్నామని అన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి కల్పించేందుకు ప్రత్యేకమైన ప్రణాళికతో పనిచేస్తున్నామని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని అన్నారు.రామగుండం నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి తెలంగాణ రాష్ట్రంలోనే ముందు వరసలో ఉంచాలని ప్రయత్నిస్తున్నామని శ్రమిస్తున్నామని అన్నారు.అయితే గతంలో రామగుండం నియోజవర్గానికి ప్రాతినిధ్యం వహించిన ప్రజాప్రతినిధులు చేసింది ఏమీ లేకపోగా కేవలం ఉనికి కోసం సోషల్ మీడియా ఇతర పద్ధతుల ద్వారా అసత్యం ప్రచారం చేస్తున్నారని వారికి రామగుండం నియోజకవర్గ ప్రజలే సరైన జవాబు చెప్పాలని ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్, పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ జనరల్ రిజిస్ట్రేషన్ అండ్ సాంఫ్స్ ఎం రవికుమార్జాయింట్ కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ జిల్లా రిజిస్టర్ బి ప్రవీణ్ కుమార్ రామగుండం రిజిస్టర్ తిరుపతి నాయక్ రామగుండం మేయర్ అనిల్ కుమార్ కార్పొరేటర్లు అధికారులు కాంగ్రెస్ అనుబంధసంఘాల నాయకులు పాల్గొన్నారు.

## వాహనం ఢీ..వ్యక్తి మృతి



పాపన్నపేట, (శుభోదయం న్యూస్) : గుర్తు తెలియని వాహనం ఢీకొని ద్విచక్ర వాహనదారుడు మృతి చెందిన సంఘటన మండల కేంద్రమైన పాపన్నపేట ప్రభుత్వ దవాఖానా వద్ద బుధవారం చోటుచేసుకుంది.ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.యూసుఫ్ పేట గ్రామానికి చెందిన మహమూద్ మియా (65) బుధవారం యూసుఫ్ పేట నుండి తన ద్విచక్ర వాహనంపై సంతకు కూరగాయల కోసం పాపన్నపేటకు వెళుతున్న క్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి వద్ద వెనక నుండి వచ్చిన గుర్తు తెలియని వాహనం కొట్టడంతో కిందపడ్డాడు.కాగా మహమూద్ మియాపై నుండి ఆపకుండా వాహనం వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందాడు.స్థానికులు వెంటనే పాపన్నపేట ఎస్ఐకి సమాచారం ఇవ్వడంతో పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు.పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

## మడకశిర బ్రాంచ్ కెనాల్ గండ్లు పుడ్చటం, రోడ్లు మరమ్మత్తులకు రూ.2.55 కోట్లతో నివేదికలు

### జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్



శ్రీసత్యసాయిజిల్లా బ్యూరో పోతులయ్య(శుభోదయం న్యూస్ ): ఇటీవల జిల్లాలో కురిసిన భారీ వర్షాల కారణంగా వివిధ జాతీయ రోడ్లు, చెరువులు పటిష్టపరచడానికి ప్రభుత్వానికి 2.55 కోట్లు రూపాయలు అవసరమని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్లోని కోర్ట్ హాలు నందు ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా వివిధ నష్టాలపై నివేదికలు ప్రతిపాదనలు సిద్ధం చేయుటపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈనెల పదమూడవ తేదీ నుంచి 22వ తేదీ వరకు కురిసిన భారీ వర్షాల కారణంగా , మడకశిర బ్రాంచ్ కెనాల్ హెచ్ ఎన్ ఎస్ ఎస్ ద్వారా 8 చోట్ల గండ్లు పడటం, మిగిలిన కాలువ ద్వారా 2 చోట్ల గండిపడటం, వాటి మరమ్మత్తుల కొరకు, చెరువులు పటిష్ట పరచడానికి నిధులు అవసరమని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు.జిల్లాలో మొత్తం 10 మండలాల పరిధిలో 25 గ్రామాలలో నష్టం జరిగింది. 1279 హెక్టార్లలో వ్యవసాయ పంటలు పండ్లతోటల నష్టం జరిగినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. పండ్ల తోటల నష్టం 54.21 హెక్టార్లలోజరిగిందన్నారు.ధర్మవరం డివిజన్లో 4 ఇల్లు, డివిజన్ పరిధిలో 1ఇల్లు, పెనుకొండడివిజన్ పరిధిలో ఇళ్ళు పాక్షికంగా దెబ్బతిన్నట్లు అధికారులు గుర్తించారన్నారు. పశువులకు సంబంధించి 1, పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో దెబ్బతిన్న రోడ్లు 5, 13 కిలోమీటర్లలో 6 రోడ్లు దెబ్బతిన్నవి మరమ్మత్తులు కొరకు.6.5 లక్షల రూపాయలు ఖర్చవుతుందని. హిందూపురం పార్లమెంట్ కి సంబంధించిన పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో 153 లక్షల రూపాయలు నష్టం అంచనా వేయడం జరిగింది. భారీ వర్షాల కారణంగా ధర్మవరం పట్టణంలో 372 మగ్గాలకు నీరు చేరింది. రామగిరి లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పాక్షికంగా దెబ్బతిన్నది. పబ్లిక్ ఆస్తులకు నష్టం అంచనా విలువ 9 లక్షల రూపాయలు. విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో విద్యుత్ స్తంభాలు పడిపోవడం వలన జరిగిన నష్టం సుమారు 2లక్షల రూపాయలు అంచనా. నివేదికల సిద్ధం చేసి ప్రభుత్వానికి అందజేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు.

## ఉపాధి హామీ పథకం సంపూర్ణంగా వినియోగించేలా పటిష్టంగా చర్యలు : జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో - శ్రీనివాస్ (శుభోదయం న్యూస్) అక్టోబర్ -23:బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఉపాధి హామీ పనులు పురోగతిపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో 100 రోజుల పని దినాలు పూర్తి చేసుకున్న జాబ్ కార్డు కుటుంబాలు తక్కువగా




నమోదు అవుతున్నాయని ప్రస్తుత సంవత్సరం కేవలం 360 మాత్రమే జరిగాయని అన్నారు మన పనితీరు చాలా తక్కువగా ఉందని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు ప్రతి గ్రామంలో గత సంవత్సరం కంటే కనీసం 40 శాతం అధికంగా కుటుంబాలకు 100 రోజుల పని ఆర్థిక సంవత్సరం ముగిసే సమయానికి కల్పించాలని దానికి తగిన విధంగా పనులను గుర్తించి గ్రామ సభలను వెంటనే నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు మన గ్రామంలో సరాసరి వేజ్ 181 కంటే తక్కువ వచ్చే పనులు చేపట్టవద్దని కలెక్టర్ అన్నారు గ్రామంలో 4,5 లొకేషన్లలో క్వాలిటీ పనులు జరగాలని ఈ పనులు 100 రోజుల వరకు వుండే విధంగా ప్లాన్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు గత సంవత్సరం కంటే యావరేజ్ వెజ్ కనీసం 20 శాతం పెంచడం లక్ష్యంగా పని చేయాలని అన్నారు జిల్లాలో జరిగే ఉపాధి హామీ పనులలో నాణ్యత ప్రమాణాలు పెంచాలని రిజిస్టర్ లను పక్కాగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు ఉపాధి హామీ పనుల అవకతవకల గురించి సోషల్ ఆడిట్ చేయాలని ఫిర్యాదులు వస్తున్నాయని ఆ సమస్య రాకుండా చూడాలని అన్నారు భూగర్భ జలాల పెంపు నీటి వనరుల సంరక్షణ సంబంధించిన పనులు ఉపాధి హామీ కింద చేపట్టాలని అన్నారు ప్రతి నర్సరీలో 12 వేల మొక్కలు పెంచాలని, ప్లాంటేషన్ సీజన్ సమయానికి కనీసం 80 శాతం ఎత్తయిన నాణ్యత గల మొక్కలు అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు గ్రామాలలో నూతన భవనాల నిర్మాణానికి జారీ చేస్తున్న అనుమతుల అనుగుణంగా నూతన మరుగుదొడ్డి (ఐ.హెచ్.హెచ్.ఎస్) నిర్మాణ ప్రతి పాదనలు వచ్చేలా చూడాలని అన్నారు గ్రామాలలో మల్టీ పర్పస్ వర్కర్ల ద్వారా పారిశుధ్య పనులు నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు ఎంపిపి జడ్పీ దగ్గర కొంత ఫండ్ అందుబాటులో ఉందని గ్రామాలలో ఏదైనా అత్యవసర పనులు ఉంటే వెంటనే ప్రతిపాదనలు మండల ప్రత్యేక అధికారి ఎంపిడిఓ అందించాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కె.రవీందర్ జడ్పీ సీఈవో మండల పరిషత్ అభివృద్ధి అధికారులు ఏ.పి.ఎం సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా రైతు రుణమాఫీ, కౌల్ రైతుల సమస్యలు పట్టించుకోని ప్రభుత్వం

### బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్

ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో - శ్రీనివాస్ (శుభోదయం న్యూస్) అక్టోబర్ 23 : పెద్దపల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది బిజెపి నాయకులు మాట్లాడుతూ పంట సాగు కోసం గత ప్రభుత్వం రైతుబంధు పథకం కింద ఎకరాకు రూ.10 వేలు రెండు విడతల్లో ఇవ్వగా అదే పథకాన్ని రైతు భరోసాగా మార్చి పంట పెట్టుబడి సాయంగా ఎకరాకు రూ.15 వేలు ఖరీఫ్ రబీ సీజన్లో ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించింది అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు 10 నెలలు గడుస్తున్నా ఈ పథకం అమల్లోకి రాలేదురైతులకు పూర్తి రుణమాఫీ చేస్తామని రైతులను నమ్మబలికి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం పంద్రాగస్టు లోపు రైతు రుణమాఫీ చేస్తానని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు ఆ తర్వాత ఆగస్టు నెలాఖరులోగా రుణమాఫీ పూర్తవుతుందని చెప్పారు ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయని మంత్రులు స్పష్టం చేశారు కానీ ప్రభుత్వం చెప్పిన గడువు ముగిసి నెల రోజులు గడుస్తున్నా ఏదో ఆరకూర రుణమాఫీ చేశారు కానీ సంపూర్ణ రుణ మాఫీ చేయలేదు.అలాగే రెండు లక్షల పై రుణాలు ఉన్న రైతు సోదరుల ఊసే ఎత్తడం లేదు రాష్ట్ర ప్రభుత్వం అలాగే అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోలో కౌల్



రైతులకు కూడా చేయూతను ఇస్తామని హామీ ఇవ్వడం జరిగినది కానీ రాష్ట్ర ప్రభుత్వం గద్దెనెక్కి 10 నెలలు గడిసిన కౌలు రైతుల గురించి పట్టించుకోవడం లేదు వారి ఉసే ఎత్తడం లేదు. ఈ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే దీపావళి పండగ లోపు రైతులకు రైతు భరోసా ఇవ్వాలి అలాగే సంపూర్ణ రుణమాఫీ చేయాలని కౌలు రైతులకు న్యాయం చేయాలని భారతీయ జనతా పార్టీ తరపున ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని మేము డిమాండ్ చేస్తున్నాం. లేని పక్షంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా రైతులకు మద్దతుగా అందోళత్మకా కార్యక్రమాలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ కన్వీనర్ దాడి సంతోష్ పట్టణ అధ్యక్షులు కావేటి రాజగోపాల్ మండల అధ్యక్షులు మేకల శ్రీనివాస్ కౌన్సిలర్ రాజమహంత కృష్ణ శ్రీధర్ గుడ్ల సతీష్ కుక్క వంశీ బొడ్డుపల్లి కుమార్ గాండ్ల రాజేశం కరుణాకర్ చంద్రమౌళి మల్లేష్ పలువురు పాల్గొన్నారు

## జన్మదిన వేడుకల్లో...




దోమ, (శుభోదయం న్యూస్): దోమ మండల పరిధిలోని గొడగొనిపల్లి గ్రామంలో తిరుమలయ్య సుశీల కూతురు జన్మదిన వేడుకలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆదిత్య శ్రీనివాస్ రీపోటర్, అంజిలయ్య, విజయ్, నర్సిములు, హనుమంతు, వెంకటేష్, నరేష్,తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా రంగానికి రాష్ట్ర బడ్జెట్లో అధిక కేటాయింపులు
## పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో - శ్రీనివాస్ (శుభోదయం న్యూస్): అక్టోబర్ 23: సుల్తానాబాద్ మండలం భూపతిపూర్ మహాత్మా జ్యోతిబా పూలే విద్యాలయంలో బుధవారం రోజున ఉమ్మడి కరీంనగర్ జిల్లా విద్యాలయాల క్రీడోత్సవాలను ప్రారంభించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూవిద్యార్థులు క్రీడాకారులు నైపుణ్యత పై దృష్టి పెట్టి రాణించాలన్నారు. గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు మట్టిలో మాణిక్యాలను వెలికి తీసేందుకు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడా రంగానికి బడ్జెట్లో అధిక నిధులను కేటాయించడం జరిగిందన్నారు ఇందులో భాగంగానే సీఎం కప్ - 2024 నిర్వహించడం జరుగుతుందని చెప్పారు ఒలంపిక్స్ లో అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణ ఖ్యాతిని క్రీడారంగంలో చాటేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపుతున్నారని చెప్పారు. సుల్తానాబాద్ మండలం క్రీడలకు పుట్టినిల్లు అని ఇలాంటి ప్రాంతంలో ఎంజెపి విద్యాలయాల ఉమ్మడి జిల్లా స్థాయి క్రీడోత్సవాలను నిర్వహించడం అభినందనీయమని తమకెంతో గర్వకారణమని ఎమ్మెల్యే పేర్కొన్నారు క్రీడాకారులకు తాను ఎప్పుడు అండగా ఉంటానని వారికి తగిన ప్రోత్సాహం అందించడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావుని ప్రిన్సిపాల్ మెమొంటో సత్కరించారు. క్రీడాకారుల మార్చ్ ఫాస్ట్ ఆకట్టుకుంది చిన్నారులు గీసిన ఎమ్మెల్యే విజయరమణ రావు చిత్ర పటాన్ని ఈ సందర్భంగా ఆయనకు బహుకరించారు ఎమ్మెల్యే వారందరినీ అభినందించారు. ఈ క్రీడల్లో అండర్ 17 బాలుర వాలీబాల్ కబడ్డీ ఖోఖో టెన్నిస్ క్యారం షటిల్ చెస్ తో పాటు అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జే.రాజేశం ఎంజెపి విద్యాలయాల జిల్లా కన్వీనర్ మణిదీప్తి సీనియర్ కాంగ్రెస్ నాయకులు మినుపాల ప్రకాష్ రావు, సాయిరి మహేందర్ చిలుక సతీష్, జానీ ఉపాధ్యాయులు సిబ్బంది కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఏరోడ్రోన్ టెక్నాలజీస్ సంస్థ సీఈవో కోడెబోయిన చంద్రనీల్






గుంటూరు జిల్లా (శుభోదయం న్యూస్): మంగళగిరి, సీకే కన్వెన్షన్ లో, ఏరోడ్రోన్ టెక్నాలజీస్ సంస్థ సీఈవో కోడెబోయిన చంద్రనీల్, మాట్లాడుతూ వారు తయారు చేసిన డ్రోన్ పెట్రోల్ తో నడుస్తుంది. చేపలు రొయ్యలు చెరువులకు మేత వేయడానికి ఉపయోగపడుతుంది. అమరావతి డ్రోన్ సమ్మిట్ గురించి వారు మాట్లాడినారు, ఈరోజు 23/10/న జరిగిన సంభాషణ ఏరో డ్రోన్ సమ్మిట్ హాల్ 3 లో వ్యవసాయ డ్రోన్ ల గురించి తగిన వివరాల చెప్పినారు. ఈ కార్యక్రమంలో నెల్లి మర్ల ఎమ్మెల్యే, లోకం మాధవి, మిరాకిల్ సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ సంస్థ చైర్మన్, లోకం ప్రసాద్, మరియు సంగం డైరీ సంస్థ డైరెక్టర్, నర్రా వెంకటకృష్ణ ప్రసాద్, భూమి పాలిమర్స్ సంస్థ డైరెక్టర్, జొన్నలగడ్డ నాగమోహన్ రావు. ఎస్పైలు. జీ.వి. సుబ్బారావు, యు .పవన్ కుమార్, ఏ. రమణమూర్తి ,కే .నాగేశ్వరావు, జి .చంద్రశేఖర్ ,ఏ .రఘునాథ్, ఈ శ్రీనివాస్, వి సుధాకర్, కే నరసింహలు ,కె.వి. నారాయణ, టి. ఎన్. లక్ష్మి ,కె ఉమాదేవి, ఏ.బీ .సుభాషిని, డి .సాంబశివరావు ,రమా ప్రియ, మౌనిక , తదితరులు పాల్గొన్నారు.

# చేనేతల ఆర్థిక పరిపుష్టే లక్ష్యంగా పథకాలు అమలు
## చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ



శ్రీసత్యసాయిజిల్లా బ్యూరో పోతులయ్య(శుభోదయం న్యూస్ ): చేనేతల ఆర్థికపరిపుష్టే లక్ష్యంగా పథకాలు అమలుచేస్తున్నామని బిసి సంక్షేమ రాష్ట్రచేనేత జౌళిశాఖమంత్రి సవితమ్మతెల్పారు. బుదవారం మంగళగిరిలోని హ్యాండ్లూమ్, టెక్స్ టైల్స్ కమిషనరేట్ లో వివిధ జిల్లాల చేనేత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఎన్నికల్లో చేనేతలకు ఇచ్చిన హామీల అమలుకు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ కట్టుబడి ఉన్నారన్నారు.సహకార సంఘాలను బలోపేతం చేయండి,కొత్త సహకార సంఘాలను ఏర్పాటు చేయండి



,ప్రభుత్వ పథకాలపై చేనేతలకు అవగాహన కల్పించాలని మంత్రి సవితమ్మ తెల్పారు.త్వరలో సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించనున్నట్లు మంత్రి సవిత తెల్పారు.వర్షాలతో కలిగిన నష్టాలపై నివేదికలివ్వండి మంత్రి అదికారులను ఆదేశించారు.ఈసమీక్ష లో చేనేత జౌళి శాఖ కమిషనర్ రేఖారాణి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# 11కోట్ల లిఖిత రామ నామాలతో శ్రీరామునికి అభిషేకం
## రామ నామమే శాశ్వతం: అధ్యక్షులు రామకోటి రామరాజు



హైదరాబాద్, (శుభోదయం న్యూస్): శ్రీరాముడు జన్మించిన పునర్వసు నక్షత్రాన్ని పురస్కరించుకొని శ్రీరామకోటి భక్త సమాజం ఆధ్వర్యంలో అద్దాల మందిరం వద్ద బుధవారం నాడు భక్తులు లిఖించిన 11కోట్ల లిఖిత శ్రీరామ నామాలతో సీతారాములకు ప్రత్యేకంగా అభిషేకించారు సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు..ఈ సందర్భంగా మాట్లాడుతూ రామనామ స్మరణ చేస్తే ఆనందం లభిస్తుందన్నారు. ఆ నామంలో ఉన్న మంత్రశక్తి మనలో దుఃఖాల్ని సమూలంగా నాశనం చేసి ఆనందాన్ని ఇస్తుందన్నారు. ప్రతిరోజు రామ నామాన్ని లిఖించడానికి కొంత సమయాన్ని కేటాయించుకోవాలన్నారు. సంసార సాగరంలో మునిగి తేలుతూ... అనుకోకుండా కష్టాల తుపాను రేగి మునిగిపోతున్న జీవిత నౌకను లేవనెత్తి ఆదుకొని గట్టుకు చేర్చే ఏకైక సులభసాధనము శ్రీరామనామం ఒకటే అన్నారు. రామ నామ స్మరణతో ప్రాంగణం మారుమ్రోగింది.అద్దాల మందిరాన్ని సందర్శించి రామకోటి పుస్తకాన్ని ఉచితంగా పొందాలన్నారు.

# పట్టణ పరిశుభ్రతకు చికెన్ వ్యాపారులు సహకరించాలి
## నగర పంచాయతీ కమిషనర్ శ్రీనివాసులు



శ్రీ సత్య సాయి జిల్లా బ్యూరో (శుభోదయం న్యూస్ ): పెనుకొండ పట్టణంలో గల చికెన్ షాప్ యాజమాను లు పట్టణ పరిశుభ్రతకు సహకరించాలని పెనుకొండ నగర పంచాయతీ కమిషనర్ జి శ్రీనివాసులు బుధవారం పట్టణంలోని నగర పంచాయతీ కార్యాలయము నందు చికెన్ షాపుల యజమానులతో సమావేశం ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రజారోగ్యం దృష్ట్యా చికెన్ వ్యర్థాలను బహిరంగ ప్రదేశాలలో పార వేయరాదని, ప్రతిషాప్ లో ప్రజారోగ్యంకు అనుగుణంగా షాప్ నిర్వహణ ఉండాలని, చికెన్ వ్యర్థాలను కేవలం తమకు సంభందించిన వాహనం ద్వారా తొలగించి, పట్టణ పరిశుభ్రతకి సహకరించాలని తెలిపారు. ఈ సమావేశంలో పెనుకొండ పట్టణంలోని చికెన్ షాప్ యజమానులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారము, సీజనల్ వ్యదులపై అవగాహన



శ్రీసత్యసాయి జిల్లా బ్యూరో (శుభోదయం న్యూస్ ): ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పుట్టపర్తి పరిదిలోని పైపల్లిలో డాక్టర్ మునిచంద్రిక అద్వర్యములో పౌష్టికాహారము మరియు సీజనల్ వ్యదులపై బుదవారం అవగాహన కల్పించారు. ఈసందర్భంగా మునిచంద్రిక మాట్లాడుతు వ్యాదులపట్ల ఎవరు నిర్లక్ష్యం చేయరాదని, ఆరోగ్యము బాగలేనపుడు వెంటనే వైద్యులను సంప్రదించవలెనని,వ్యక్తి గత శుభ్రత, పరిసరాలు శుభ్రత పాటించి, పౌష్టికాహారం తీసుకోవడం వలన సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుంది అని తెల్పారు. డ్రైడే ఫ్రైడే పాటించి జ్వరాల బారిన పడకుండ ఉండాలని అవగాహన కల్పించారు. దోమ పుట్ట కూడదు,కుట్ట కూడదు, చిన్నదోమ పెనుప్రమాదం, దోమతెరలు వాడండి అనితెల్పారు.నీటి నిల్వలు దోమలకు ఆవాసాలు, వేపాకు పొగ దోమలుకు సెగ అనీ తెలిపియజేసి, మలేరియా, డెంగ్యూను దూరంపెట్టండి అని కోరడమైనది. ప్రజలు ఆరోగ్య వంతమైన జీవనం, సాగించాలని, వ్యాయామామం చేయడం వలన శారీరక ఉల్లాసం, మానసిక ఒత్తిడి తగ్గి ఆరోగ్యంగా ఉండి సంతోషకరమైన జీవనం కొనసాగించాలని తెల్పారు. 104 సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ ఓ నగేష్, సూపర్ వైజర్లు వెంకటరమణ, చంద్రకళ, ఎం ఎల్ హెచ్ పిలు లక్ష్మీనారాయణమ్మ, ఆరోగ్య కార్యకర్త నాగ జ్యోతి, ఆశా వర్కర్లు జ్యోతి,లక్ష్మీదేవి 104 సిబ్బంది లక్ష్మీపతి,మోహన్ పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్లిన అనితకు వీడుకోలు
## నూతనంగా విచ్చేసిన ఉపాధ్యాయులకు స్వాగతం



కామారెడ్డి జిల్లా ప్రతినిధి పోచయ్య, (శుభోదయం న్యూస్ ): లింగంపేట్ మండలం భవానీపేట గ్రామ హరిజనవాడ ప్రాథమిక పాఠశాలలో బదలి పై వెళ్లిన అనిత మేడం కు బుధవారంవీడ్కోలు సమావేశం ఏర్పాటు చేసి పూలమాల వేసి శాలువాతో సత్కరించి మెమంటో ఉపాధ్యాయ బృందం, ఎస్ఎంసి కమిటీ సభ్యులు, గ్రామస్తుల సమక్షంలో వీడ్కోలు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. నూతనంగా పాఠశాలకు విచ్చేసిన హరీష్, రాజేశ్వరి ఉపాధ్యాయులకు విద్యార్థుల తల్లిదండ్రులు స్వాగతం పలికారు.గ్రామపెద్దలు మాట్లాడుతూ గ్రామం మీకు ఎల్లవేళలా సహాయ, సహకారం అందిస్తారు. మీరు కూడా విద్యార్థుల ప్రగతికి, అభ్యున్నతికి తోడ్పడతారని ఆశిస్తున్నాము. ఇది పేరుకు మాత్రమే ప్రభుత్వ పాఠశాల కానీ ప్రయివేట్ పాఠశాలలో కూడా లేని పచ్చని చెట్లతో చాలా అందంగా,ఆహ్లాదంగా ఉంటుంది. అంతే కాకుండా ప్రయివేట్ పాఠశాకు దీటుగా విద్యను బోదిస్తారు.విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పాఠశాలకు కావలసిన సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తూ ఉంటారు. నిజానికి అనిత మేడం చొరవ తీసుకుని విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి ప్రైవేటు పాఠశాలల్లోకి వెళ్లకుండా వారికి ఒక భరోసాను, నమ్మకాన్ని కల్పించి పిల్లలకు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని తోటి ఉపాధ్యాయుల సహకారంతో వారికి మంచి విద్యాబుద్ధులను నేర్పించడం జరిగింది. ఇందుకు పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్,సభ్యులు కూడా సహకారం అందించారు. లేకపోతే ఈరోజున ఎంపిపి ఎస్ భవానిపేట్ హరిజనవాడ ఏకోపాధ్యాయ పాఠశాలగా మిగిలిపోయేది అన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా ప్రధానోపాధ్యాయులు హరీష్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు, ఎస్ఎంఎస్ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు అంగన్వాడి టీచర్ కల్పన, స్కావెంజర్ పెద్దమ్మ, మిడ్ డే మీల్స్ మెంబర్ అనిత తదితరులు పాల్గొన్నారు.





# ప్రతి గ్రామంలో నాయకులు
## ప్రజలకు అందుబాటులో ఉండాలి : ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్



గోదావరిఖని టౌన్, రిపోర్టర్ - సురేష్, (శుభోదయం న్యూస్) : పాలకుర్తి మండలంలో పాలకుర్తి మండల అధ్యక్షులు ముక్కెర శ్రీనివాస్ తొ పాటు13 గ్రామాలలో ఎలకలపల్లి గేట్, ఎలకలపల్లి, గుంద్రుపల్లి,, గుడిపల్లి, పాలకుర్తి, తక్కలపల్లి, కొత్తపల్లి, బసంత నగర్, రామారావుపల్లి ,జయ్యారం ,కుక్కల గూడూరు, సమస్యలు గత పాలకుల నిర్లక్ష్యం వలన స్థానిక విధి దీపాలుతొ పాటు అనేక సమస్యలు పరిష్కారం చేయకుండా నిర్లక్ష్యం చేస్తూ వదిలేశారు,ఇక్కడ ఎవరు కూడా అధైర్య పడవద్దు పూర్తిస్థాయిలో సమస్యను పరిష్కారం చేస్తాం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్..ఈ రోజు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాలకుర్తి మండల 13 గ్రామాల సమస్యలు అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ నాయకులతో మాట్లాడుతూ ప్రజా పాలనలో భాగంగా స్థానిక జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు సహకరించాలని స్థానిక సమస్యలను తెలుసుకున్నారు ఏలాంటి సమస్య ఉన్న పూర్తిస్థాయిలో పరిష్కారం చేస్తాం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ ఈ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు ప్రజలకు పూర్తిస్థాయిలో చేరుతున్న అనే విషయం తెలుసుకోవడం జరిగింది అదేవిధంగా గత ప్రభుత్వం రామగుండం నియోజకవర్గం బందలగడ్డ మార్చడం జరిగింది కానీ ప్రజా పాలన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం ఇలాంటి సమస్య ఉన్న నా దృష్టికి తీసుకురావలసిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గ్రామ నాయకులు తదితరులు ఉన్నారు.

# వామ్మో.. వీడేంటి.. ఏకంగా హైటెన్షన్



వార్తల్లో ఉండాలనో.. లేదంటే సెన్సేషనల్ అవ్వాలనో కొందరు ఫీట్లు చేస్తుంటారు. ఒకతను అలానే ఢిల్లీలో ప్రవర్తించాడు. పోలీసుల ముందు డిమాండ్లు ఉంచాడు.వాటిని తప్పకుండా నెరవేర్చాలని భీష్మించుకొని కూర్చొన్నాడు. హైటెన్షన్ పోల్ ఎక్కి కాసేపు హడలెత్తించాడు. పోలీసులు, ఫైర్ సిబ్బందిని ఉరుకులు పరుగులు పెట్టించాడు.

### హైటెన్షన్ పోల్

ఢిల్లీ యమునా ఖాదర్ ప్రాంతం.. సమయం బుధవారం మధ్యాహ్నం.. అంతా తమ పనుల్లో బిజీగా ఉన్నారు. ఓ వ్యక్తి హైటెన్షన్ పోల్ ఎక్కాడు. ఆ విషయం గురించి స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఫైర్ సిబ్బంది కూడా వచ్చారు. కిందకు దిగమని కోరితే.. లేదు రానని మొండి కేశాడు. ఏం కావాలని అడిగితే హైకోర్టు చీఫ్ జస్టిస్‌తో మాట్లాడతానని చెప్పాడు. దీంతో ఖంగుతినడం పోలీసుల వంతయ్యింది.

### సీజేతో మాట్లాడుతా..

సీజేతో మాట్లాడటం కుదరదని పోలీసులు తెగేసి చెప్పారు. ఢిల్లీ ముఖ్యమంత్రితో మాట్లాడించాలని మారాం చేశాడు. అది కుదరదని చెబితే.. ప్రధాని మోదీతో మాట్లాడుతానని స్పష్టం చేశారు. అతనికి సర్ది చెప్పేందుకు పోలీసులు, ఫైర్ సిబ్బంది ఇబ్బంది పడ్డారు. వారితో ఏం మాట్లాడుతావని ప్రశ్నిస్తే.. పర్యావరణ పరిరక్షణ కోసం కఠిన చర్యలు తీసుకోవాలని కోరతానని సెలవిచ్చాడు. దీంతో మరోసారి పోలీసులు ఆశ్చర్య పోవాల్సి వచ్చింది.

### బెంగాల్.. బీహార్

హైటెన్షన్ పోల్ ఎక్కిన వ్యక్తి ఎవరన్నది తెలియరాలేదు. అతని భాషను బట్టి బెంగాల్ లేదంటే బీహార్‌కు చెందినవారని పోలీసులు భావిస్తున్నారు. అతనికి సర్ది చెప్పి.. ఎలాగోలా కిందకి దించారు. దీంతో అక్కడున్న వారంతా ఊపిరి పీల్చుకున్నారు.

# జయా బచ్చన్ తల్లి ఆరోగ్యంపై కుటుంబ సభ్యుల కీలక ప్రకటన



ప్రముఖ సీనియర్ నటి, రాజ్యసభ సభ్యురాలు జయా బచ్చన్ తల్లి ఇందిరా భాదురి(94) మరణించారంటూ వచ్చిన వార్తలను కుటుంబ సభ్యులు తీవ్రంగా ఖండించారు. బచ్చన్ ఫ్యామిలీ ఈ వార్తలను ఖండించారు.అనారోగ్యంతో ఆస్పత్రిలో చేరినట్లు వెల్లడించారు. తప్పుడు వార్తలతో అభిమానులను తప్పుదోవ పట్టించొద్దని కోరారు. ఇందిరా భాదురికి ఏమీ కాలేదని.. ఆస్పత్రిలో క్షేమంగా ఉన్నారని చెప్పారు. కచ్చితమైన సమాచారం వచ్చిన తర్వాతే వార్తలు ప్రచారం చేయాలని.. అంతే తప్పు తప్పుడు సమాచారంతో అభిమానులను గందరగోళంలోకి నెట్టొద్దని కోరారు.ఇందిరా భాదురి(94) కొన్నేళ్లుగా వృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్నారు. ఆమె భోపాల్‌లోని తన నివాసం ఉంటున్నారు. ఆమె భర్త, జర్నలిస్ట్ తరుణ్ భాదురి 1996లో కన్నుమూశారు. ఈ దంపతులకు జయ, రీతా, నీతా అని ముగ్గురు సంతానం ఉన్నారు.

# ప్రియాంక గాంధీకి ఎన్ని ఆస్తులు ఉన్నాయంటే



వయనాడ్: కేరళలోని వయనాడ్ లోక్‌సభ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా తన ఎన్నికల అఫిడవిట్‌లో ఆస్తుల వివరాలు వెల్లడించారు.ఆ అఫిడవిట్ ప్రకారం ప్రియాంకకు రూ.12 కోట్ల విలువైన ఆస్తులున్నాయి. 2023-2024 ఆర్థిక సంవత్సరంలో మొత్తం ఆదాయం రూ.46.39 లక్షలని ఆమె ప్రకటించారు.ప్రియాంక గాంధీ ఉన్న ఆస్తుల్లో రూ.4.25 కోట్ల చరాస్తులు ఉన్నాయి. వాటిలో మూడు బ్యాంకు అకౌంట్లలో డిపాజిట్లు ఉన్నాయి. మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడులు, పీపీఎఫ్, రాబర్డ్ వాద్రా గిఫ్ట్‌గా ఇచ్చిన హోండా సీఆర్‌వీ కారు, రూ.1.15 కోట్లు విలువచేసే 4400 గ్రాములకు పైగా బంగారం ఉన్నాయి.స్థిరాస్తుల విలువ రూ.7.74 కోట్లు. వీటిలో న్యూఢిల్లీలోని మెహ్రౌలి ఏరియాలో రెండు అగ్రికల్చరల్ ల్యాండ్స్ (ఇన్‌హెరిటెడ్ హాఫ్-షేర్స్), ఫామ్‌హౌస్‌లో హాఫ్-షేర్ వంటివి ఉన్నాయి. సొంతంగా హిమాచల్ ప్రదేశ్‌లో రెసిడెన్షియల్ ప్రాపర్టీ ఉంది. దీని విలువ రూ.5.63 కోట్లు. రూ.15.75 కోట్ల మేరకు రుణాలు కూడా ఉన్నాయి. అదనంగా ఆమెపై రెండు ఎఫ్ఐఆర్‌లు, ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ ఇచ్చిన ఒక నోటీసు ఉన్నట్టు ఆ అఫిడవిట్‌లో ప్రియాంక తెలిపారు. ప్రియాంక భర్త, వ్యాపారవేత్త రాబర్డ్ వాద్రాకి రూ.37.9 కోట్లు విలువచేసే చరాస్తులు, రూ.27.64 కోట్ల విలువైన స్థిరాస్తులు ఉన్నాయి.ప్రియాంక గాంధీ తన చదువు వివరాలను కూడా అఫిడవిట్‌లో ప్రకటించారు. యూకేలోని సుందర్‌లాండ్ యూనివర్శిటీ నుంచి దూరవిద్య ద్వారా బుద్దిస్ట్ స్టడీస్‌లో పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమో చేశారు. ఢిల్లీ యూనివర్శిటీలో సైకాలజీలో బీఏ హానర్స్ డిగ్రీ ఉంది.

# బంగ్లాదేశ్‌లో మళ్లీ తీవ్ర ఉద్రిక్తత..
## ఈసారి దేశ అధ్యక్షుడికి గురి పెట్టిన విద్యార్థి సంఘాలు



బంగ్లాదేశ్‌లో విద్యార్థులు మరోసారి రోడ్డెక్కారు. అధ్యక్షుడు షాబుద్దీన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ భారీ ఆందోళన చేపట్టారు. మాజీ ప్రధాని షేక్ హసీనాను కాపాడేందుకు షాబుద్దీన్ ప్రయత్నిస్తున్నారని ఆందోళనకారులు ఆరోపించారు.బంగ్లాదేశ్‌లో మళ్లీ తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఢాకాలో అధ్యక్ష భవనాన్ని ముట్టడించారు ఆందోళనకారులు దేశ అధ్యక్షుడు షాబుద్దీన్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని ఆందోళనకారులు డిమాండ్ చేశారు. షాబుద్దీన్ మాజీ ప్రధాని షేక్ హసీనా ఏజెంట్‌లా పనిచేస్తున్నారని ఆందోళనకారులు ఆరోపించారు. తాజా ఆందోళనలతో అధ్యక్ష భవనం ముందు భారీ సెక్యూరిటీని ఏర్పాటు చేశారు. బారికేడ్లను తొలగించేందుకు ఆందోళనకారులు ప్రయత్నించడంతో పోలీసులు అడ్డుకున్నారు.షేక్ హసీనా ఏ తప్పు చేయలేదంటూ అధ్యక్షుడు ఆమెకు క్లీన్‌చిట్ ఇచ్చే ప్రయత్నం చేస్తున్నారని ఆందోళనకారులు ఆరోపించారు. ఢాకాలోని సెంట్రల్ షాహీద్ మినార్‌లో విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. అధ్యక్షుడి భవనం బంగాబభన్‌ను ముట్టడించేందుకు ప్రయత్నించారు. నిరసనకారులను అడ్డుకునేందుకు పోలీసులు, సైన్యం రంగంలోకి దిగింది.అధ్యక్షుడు మహమ్మద్ షహబుద్దీన్.. మాజీ ప్రధాని షేక్ హసీనా రాజీనామా లేఖ దొరకలేదని వ్యాఖ్యానించడంపై విద్యార్థులు భగ్గుమంటున్నారు. అంతేకాకుండా ఆ రాజీనామా లెటర్‌ను వెతికేందుకు ప్రయత్నించినా అది దొరకలేదని అనడం వారికి మరింత ఆగ్రహం తెప్పించింది. గతంలో ఆయన చేసిన వ్యాఖ్యలకు.. ఇప్పుడు చేసిన వ్యాఖ్యలకు పొంతన లేకపోవడం.. బంగ్లాదేశ్ విద్యార్థులకు తీవ్ర ఆగ్రహం తెప్పిస్తోంది.ఆగస్ట్ 5వ తేదీన షేక్ హసీనా బంగ్లాదేశ్‌ను విడిచిపెట్టి భారత్‌కు వచ్చి ఆశ్రయం పొందిన రోజు రాత్రి జాతినుద్దేశించి ప్రసంగించిన మహమ్మద్ షహబుద్దీన్.. ప్రధాని షేక్ హసీనా రాజీనామా చేసి లేఖను తనకు అందించారని అన్నారు

# అనారోగ్యంతో మంచం ఎక్కిన పాత్రికేయునికి మీరు చేసిన సహాయం ఏదీ..?

### ఎవరి సంక్షేమం కోసం నిధులు వసూలు చేస్తున్నారు?

### జర్నలిస్ట్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ (జాప్) అసోసియేషన్ కమిటీ సభ్యులు





ధర్మవరం, నియోజకవర్గం ఇంచార్జ్ : గోవర్ధన్ రెడ్డి (శుభోదయం న్యూస్): ధర్మవరం ప్రెస్ క్లబ్ కమిటీలో ఉన్న అరుణ ప్రభ స్టాఫ్ రిపోర్టర్ ఖాదర్ బాషా అనారోగ్యంతో గత కొన్ని రోజులుగా మంచం మీద ఉన్న ఆయనకు ప్రెస్ క్లబ్ కమిటీ చేసిన సాయం ఏమిటి....? ఎవరి సంక్షేమం కోసం నిధులు వసూలు చేస్తున్నారు....? సహాయం చేయమని కమిటీలోని సభ్యుడు అర్థించిన, తోటి జర్నలిస్టుకు సహాయం చేయలేని మీరు ఎవరి సంక్షేమం కోసం పనిచేస్తున్నారు....? కమిటీలో ఉన్న సభ్యుడు అనారోగ్యంతో ఆపరేషన్ చేయించుకొని మంచం మీద ఉంటూ, కుటుంబ పోషణ భారంగా ఉందని తనకు సహాయం చేయాలని కోరితే కనీసం ఒక్క రూపాయి కూడా సహాయం చేయలేని కమిటీ ఎందుకని జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ జిల్లా కమిటీ సభ్యులుగా ప్రశ్నిస్తున్నాం.ఎవరెవరు నిధులు ఇచ్చారో బోర్డుపై మాత్రం పేర్లు ఉన్నాయి తప్ప, వాటికి మాత్రం లెక్కలు లేవు.చుట్టూ ఇనుప గ్రిల్,బాత్రూం కట్టేసి నిధులన్నీ అయిపోయాయని చెప్పుకోవడం ఎంతవరకు సమంజసం పాత్రికేయుల సంక్షేమం కోసం పని చేయలేని కమిటీలు ఎన్ని ఉన్నా కూడా వృధా అని తెలుపుతున్నాం. 43 మంది పాత్రికేయులు ఉన్న పెద్ద సంఘం మాది అని ధర్మవరంలో హంగు ఆర్భాటాలతో చెప్పుకుంటూ ప్రెస్ క్లబ్ కమిటీలోని ఒక తోటి విలేఖరి, సభ్యుడు అనారోగ్యానికి గురైతే అతనికి సహాయం చేయడానికి ఎవ్వరూ కూడా ముందుకు రాలేని దుస్థితిలో కమిటీ సభ్యులు ఉన్నారు. ఇప్పటికైనా అందరూ కలిసిమెలిసి పాత్రికేయ సంక్షేమాన్ని ఏర్పాటు చేసి ఇలాంటి పరిస్థితులు ఎదుర్కొంటున్న పాత్రికేయులకు మన వంతు సహాయం చేయడానికి పాత్రికేయులు అందరూ కలిసికట్టుగా పని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని కోరుతున్నాము. పాత్రికేయులు విజ్ఞతతో ఆలోచిస్తే మనం కూడా మన కుటుంబ సభ్యులను కాపాడుకోవడానికి,వారికి భద్రత కల్పించుకోడానికి,ఏ కష్టమొచ్చినా ఆ పాత్రికేయ కుటుంబానికి అండగా నిలబడడానికి వీలుగా ఉంటుందని విన్నవిస్తున్నాం.పాత్రికేయులు మరొకసారి ఆలోచిస్తారని కోరుకుంటున్నాము. అదేవిధంగా తోటి పాత్రికేయులైన గంటపార నాగరాజు మరియు మహేశ్వర్ రెడ్డి వారు కూడా అనారోగ్యానికి గురి అయి ఉన్నారు. వారి ఆరోగ్య పరిస్థితులను కూడా ఆలోచించాల్సిన అవసరం మనకు ఎంతైనా ఉందని తెలుపుతున్నాం.

# సివిల్స్ శిక్షణకు ఎంపికైన విద్యార్థినులకు మంత్రి సత్య కుమార్ రూ.5 లక్షల విరాళం



ధర్మవరం, నియోజకవర్గం ఇంచార్జ్ - గోవర్ధన్ రెడ్డి (శుభోదయం న్యూస్): లక్ష్మయ్య ఐఏఎస్ అకాడమీ నిర్వహించిన ప్రవేశ పరీక్షలో ధర్మవరం ప్రాంతం నుండి ఎంపికైన 28 మంది విద్యార్థినుల వసతి కోసం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ రూ. 5 లక్షల విరాళాన్ని లక్ష్మయ్య ఐఏఎస్ అకాడమీకి అందజేశారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు సైతం సివిల్ సర్వీసెస్ కు ఎంపిక కావాలనే ఉద్దేశంతో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ సంస్కృతి స్వచ్ఛంద సంస్థ తరపున ఢిల్లీకి చెందిన లక్ష్మయ్య ఐఏఎస్ అకాడమీ ద్వారా గత ఆదివారం ధర్మవరంలో సివిల్ సర్వీసెస్ అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా అకాడమీ వారు నిర్వహించిన అర్హత పరీక్షలో ధర్మవరం ప్రాంతం నుండి 28 మంది విద్యార్థినిలు ఉచిత శిక్షణకు ఎంపికయ్యారు. వీరికి రెండు సంవత్సరాల పాటు హైదరాబాదులో ఉచిత వసతి తో కూడిన శిక్షణ అందించడం జరుగుతుంది. మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్ తన నియోజకవర్గం నుండి ఉచిత శిక్షణకు ఎంపికైన విద్యార్థులు కోసం సంస్కృతి స్వచ్ఛంద సంస్థ తరపున రూ. 5 లక్షలు అందజేసి విద్యార్థినులను ప్రోత్సహించారు. శిక్షణకు ఎంపికైన వారందరూ తీవ్రంగా శ్రమించి సివిల్ సర్వీసెస్ కు ఎంపికవ్వాలని, ఐఏఎస్ ఉద్యోగాలు సాధించి ధర్మవరం పేరును జాతీయస్థాయిలో చాటి చెప్పాలని ఆయన ఆకాంక్షించారు. ధర్మవరం ప్రాంత విద్యార్థుల భవిష్యత్తు కోసం తాను కట్టుబడి ఉన్నానని, రాబోవు కాలంలో విద్యార్థులందరికీ ఉద్యోగ అవకాశాలు లభించేలా కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు.

# తుఫాను బాధితులను ఆదుకునే విధంగా చర్యలు తీసుకుంటాం : ఆర్డీవో మహేష్



ధర్మవరం, నియోజకవర్గం ఇంచార్జ్ - గోవర్ధన్ రెడ్డి (శుభోదయం న్యూస్): తుఫాను బాధితులను ఆదుకునే విధంగా ధర్మవరం రెవెన్యూ డివిజన్ పరిధిలోని బాధితులను తప్పక ఆదుకుంటామని ఆర్డిఓ మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 22వ తేదీన కురిసిన భారీ వర్షానికి నష్టం వాటిల్లిందని తెలిపారు.ఇందులో ముదిగుబ్బ ఏడు, చెన్నై కొత్తపల్లి 19, కనగానపల్లి ఐదు రామగిరి ఎనిమిది మొత్తము వెరసి 39 ఇండ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయని తెలిపారు. అదేవిధంగా పంటల విషయంలో చెన్నై కొత్తపల్లి 62 ఎకరాల 49 సెంట్లు, కనగానపల్లి లో 215 ఎకరాలు, రామగిరి లో 95 ఎకరాలు వెరసి 380 ఎకరాల 68 సెంటు పంట నష్టం జరిగిందని తెలిపారు. అదేవిధంగా ముదిగుబ్బ మండలంలో పొడ రాళ్లపల్లిలో 32 గొర్రెలు, రామగిరి లో ఒక ఆవు వెరసి 33 పశువులు మృతి చెందడం జరిగిందని తెలిపారు. వీటిపై నివేదికను తయారుచేసి ప్రభుత్వానికి పంపడం జరిగిందని వారు తెలిపారు.

# దోస్తీ ఫౌండేషన్ చైర్మన్ షేక్ మహబూబ్ ఆధ్వర్యంలో... అనాధలకు చలికి ఇబ్బంది పడకుండా దుప్పట్లు పంపిణీ



ఒంగోలు, (శుభోదయం న్యూస్): దోస్తీ ఫౌండేషన్ చైర్మన్ షేక్ మహబూబ్ ఆధ్వర్యంలో ఒంగోలు నగరంలో డివైడర్లు ఫుట్ పాత్ ల మధ్య రాత్రులు నిద్రిస్తున్న అనాధలకు చలికి ఇబ్బంది పడకుండా దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మహబూబ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం చలికాలంలో నగరంలోని అనాధలకు చలికి ఇబ్బంది పడకుండా దుప్పట్లు



పంపిణీ చేస్తున్నామని తెలిపారు. పేదలకు విద్య వైద్యం జీవనోపాధికి తమ వంతు సహకారం అందిస్తున్నామని అన్నారు. ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ ఏ దిక్కులేని నిస్సయిలైన పేదలకు చలికి ఇబ్బంది పడకుండా దోమలు కుట్టి వ్యాధులు పడకుండా దుప్పట్లు పంపిణీ చేయడం మానవత్వంతో కూడిన మంచి కార్యక్రమం అని దోస్తీ ఫౌండేషన్ నిర్వాహకులను ఆయన అభినందించారు. ఈ సేవ కార్యక్రమంలో నత్తల శ్రీనివాసరావు షేక్ జానీ తదితరులు పాల్గొన్నారు.

# ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు



రెంటచింతల, మండల రిపోర్టర్- పల్వూరి శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్): రైతులకు రసాయన ఎరువులు, పురుగు మందులు అధిక ధరలకు విక్రయించినా, కాలం చెల్లిన మందులు అమ్మినా కఠిన చర్యలు తీసుకుంటామని మాచర్ల డివిజన్ ఏడీఏ జగదీశ్వర్ రెడ్డి హెచ్చరించారు. బుధవారం స్థానిక ఏవో బ్రహ్మారెడ్డి తో కలిసి ఎరువులు, పురుగు మందుల దుకాణాల్లో మందులు, ఎరువులు ఎంతెంత ఏయే కంపెనీలతో కొన్నారన్నది ఆయన పరిశీలించారు. నిషేధిత పురుగుమందులు ఎవరూ విక్రయించరాదని, అలా ఎవరైనా విక్రయించిట్లు రుజువైతే బాధ్యులపై కేసు నమోదు చేస్తామని ఏడీఏ హెచ్చరించారు. డీలర్లు నిబంధనలను తప్పక పాటించాలన్నారు. రైతులు ఎరువులు, విత్తనాలను కొన్న వెంటనే రశీదులను పొందాలని, స్టాక్ వివరాలను రికార్డులతో పాటుగా ధరల వివరాలను రికార్డులలో పొందుపరచాలని, సూచిక బోర్డుపై ధరల వివరాలను ఏర్పాటు చేయాలన్నారు. మండలంలో రైతుల కోసం 120 టన్నుల యూరియా, 50 టన్నుల డీపీఏ, 80 టన్నుల కాంప్లెక్స్ ఎరువులు రైతు భరోసా కేంద్రాల్లో అందుబాటులో ఉంచామన్నారు. ఎలాంటి ఆంక్షలు పెట్టకుండా రైతులకు కావలసిన ఎరువులను ప్రభుత్వ నిర్ణీత ధరకే డీలర్లు, రైతు సేవా కేంద్రాలు, సొసైటీలు అందజేయాలన్నారు.

# టంగుటూరు రైల్వే క్రాసింగ్ 194 వద్ద సబ్ వే నిర్మించేందుకు ప్రతిపాదిత ప్రదేశాన్ని సందర్శించిన - జిల్లా కలెక్టర్



టంగుటూరు రిపోర్టర్ వెంకటేశ్వర్లు - (శుభోదయం న్యూస్) :- టంగుటూరు రైల్వే క్రాసింగ్ నెంబర్ 194 వద్ద సబ్ వే నిర్మించేందుకు ప్రతిపాదిత ప్రదేశాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ అండ్ మేజిస్ట్రేట్ ఏ తమిమ్ అన్సరియా మరియు రహదారుల భవనాల శాఖ అధికారులతో టంగుటూరులో పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా రైల్వే క్రాసింగ్ నెంబర్ 1994 వద్ద ప్రతిపాదించిన ఆర్వో బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించిన ఎస్టిమేషన్స్ తదితర వివరాలను మరియు రైల్వే క్రాసింగ్ నెంబర్ 1993 వద్ద సబ్ వే నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదన వివరాలను సంబంధిత ఆర్ అండ్ బి అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వీటికి సంబంధించిన ఎస్టిమేషన్స్ త్వరగా పంపాలని జిల్లా కలెక్టర్ తమిమ్ అన్సరియా ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించడం జరిగింది. కలెక్టర్ వెంట ఒంగోలు ఆర్డీవో శ్రీమతి లక్ష్మీ ప్రసన్న ఆర్ అండ్ బి ఎస్ సి దేవానందం ఈఈ గోపి నాయక్ ఏఈ నాగార్జున మరియు స్థానిక మండల తాసిల్దార్ ఆంజనేయులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించిన రూరల్ పోలీసులు



ధర్మవరం, నియోజకవర్గం ఇంచార్జ్ - గోవర్ధన్ రెడ్డి (శుభోదయం న్యూస్): పట్టణంలోని రూరల్ పోలీస్ స్టేషన్లో అమరవీరుల వారోత్సవాల్లో సందర్భంగా మూడవరోజు ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు రూరల్ ఎస్సై శ్రీనివాసులు. తెలిపారు. ఈ సందర్భంగా స్టేషన్ కు పోతుకుంట గ్రామంలోని హైస్కూల్ విద్యార్థులను పిలిపించి పోలీసుల యొక్క బాధ్యతలు, విధులు, వివిధ రికార్డులను రాయు తీరు, వివిధ చట్టాల గూర్చి తెలియజేశారు. అదేవిధంగా స్టేషన్లో ఉన్నటువంటి గదులను, కంప్యూటర్ సెక్షన్లను, పోలీసులు చేసే విధులను విద్యార్థులకు వివరించారు. పోలీస్ స్టేషన్లో గల విహెచ్ఎస్ఎఫ్ సెట్ ఉపయోగించుట, శాంతి భద్రతలను అదుపులో పోలీసుల పాత్ర అన్న విషయాలను వివరించడం జరిగిందన్నారు. తదుపరి పోలీస్టేషన్లో గల పరికరాలను చూపించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# పన్నుల సేకరణ పై అధికారులు సిబ్బంది సమన్వయంతో పని చేయాలి

### మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్



ధర్మవరం, నియోజకవర్గ ఇంచార్జ్ గోవర్ధన్ రెడ్డి (శుభోదయం న్యూస్): పట్టణములోని పన్నుల సేకరణ పై అధికారులు,సిబ్బంది సమన్వయంగా పనిచేసినప్పుడే పురపాలక సంఘం అభివృద్ధి బాటలో ఉంటుంది అని మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో పన్ను సేకరణ పురోగతిపై సమీక్ష సమావేశాన్ని వారు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ గత సమావేశ నివేదిక ఆధారంగా ఆస్తి అంచనాల పెరుగుదల, పన్ను సేకరణలో మెరుగుదల, డిమాండ్ పెరుగుదలపై ఈ సమావేశమును నిర్వహించడం జరిగిందని తెలిపారు. కొత్త పన్నులు విధించడంలో మెరుగుపరచాలని, తక్కువ అంచనా వేసిన ఆస్తుల పన్నులను సరిచేయాలని ఆదేశించడం జరిగిందన్నారు. షాపు గదుల అద్దె సేకరణ పై రెవెన్యూ ఆఫీసర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ తో కూడా సమీక్షను నిర్వహించడం జరిగిందని తెలిపారు. నీటి చార్జీల సేకరణకు మెరుగుపరచడానికి కార్యదర్శలతో కలిసి పనిచేయాలని పరిపాలన కార్యదర్శులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. సుదీర్ఘకాలం పెండింగ్ లో ఉన్న పన్ను బకాయి దారులకు త్వరితగతింగా నోటీసులు పంపి వారి బాకీని చెల్లించాలని ఆదేశాలను జారీ చేయడం జరిగిందని తెలిపారు. పన్ను వసూలు కార్యక్రమంలో సిబ్బంది గాని, అధికారులు గానీ నిర్లక్ష్యం వహిస్తే,కఠిన చర్యలు తప్పవని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, రెవెన్యూ ఆఫీసర్లు, అమినీటి కార్యదర్శులు, పరిపాలన కార్యదర్శులు, సంబంధిత సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# మునిసిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించండి సిఐటియు నాయకులు





ధర్మవరం, నియోజకవం ఇంచార్జ్ గోవర్ధన్ రెడ్డి (శుభోదయం న్యూస్):మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సిఐటియు నాయకులు మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ కి వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మున్సిపల్ పారిశుద్ధ్య కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు (సిఐటియు) ఆధ్వర్యంలో స్థానిక పురపాలక సంఘం నందు కార్మికుల సమస్యలపై వివరించడం జరిగిందన్నారు. అనంతరం మున్సిపల్ కార్మిక సంఘం శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎస్.వెంకటేష్. లక్ష్మీనారాయణ. స్థానిక సిఐటియు నాయకులు జె.వి. రమణ.టి.అయూబ్ ఖాన్. స్థానిక మున్సిపల్ కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు ఎం.బాబు. ముకుంద. మాట్లాడుతూ కరోణ సమయంలో తీసుకున్న కార్మికులందరినీ ఆప్కాస్ లో చేర్చాలి అని,పెండింగ్లో ఉన్న వేతనాలను వెంటనే ఇవ్వాలని, చనిపోయిన కార్మికులకు ఎక్స్గ్రేషియాను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా చనిపోయినవారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలన్నారు. స్థానిక మూడో డివిజన్ నందు మస్టర్ పాయింట్ ఏర్పాటు చేయాలన్నారు.పి.ఎఫ్. ఈ ఎస్ ఐ. సమస్యలను తక్షణమే పరిష్కరించాలి అని,కార్మికులకు అనుకూలంగా ఈఎస్ఐ హాస్పిటల్ ను ధర్మవరంలోనే ఏర్పాటు చేయాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జె వి రమణ. మున్సిపల్ కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు.అయూబ్ ఖాన్. మున్సిపల్ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వెంకటేశులు. లక్ష్మీనారాయణ. ధర్మవరం మున్సిపల్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు. బాబు, ముకుంద. లక్ష్మీ ఓబులేసు. కమిటీ నాయకులు. ప్రసాదు, రామకృష్ణ, ఆదినారాయణ, శ్రీనివాసులు, పెద్దక్క, సూర్యనారాయణ, రమేష్, చంద్ర, వెంకటేశులు, శ్రీనివాసులు. బాలమురళి, చెన్నకేశవులు, కార్మికులు పాల్గొన్నారు.

# టిడిపిలో సభ్యత్వం అంటే జీవితానికి ఒక భరోసా


### సభ్యత్వ నమోదు అవగాహన కార్యక్రమంలో పరిటాల శ్రీరామ్





ధర్మవరం, నియోజకవర్గం ఇంచార్జ్ గోవర్ధన్ రెడ్డి (శుభోదయం న్యూస్):దేశంలో కార్యకర్తలకు అండగా ఉండే ఏకైక రాజకీయ పార్టీ తెలుగుదేశం పార్టీ మాత్రమేనని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ అన్నారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు అంశంపై ధర్మవరంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల నుంచి ముఖ్య నాయకులంతా తరలివచ్చారు. సభ్యత్వ నమోదు ఎందుకు చేయాలి?.. దాని వలన ప్రయోజనం ఏంటి? అన్న అంశాల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీలో ఒక కార్యకర్తగా ఉంటే..సమాజంలో గౌరవం మాత్రమే కాదని వారికి వ్యక్తిగతంగా ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయన్నారు. ప్రజల కోసం ఎంతో బాధ్యతాయుతంగా పనిచేసే పార్టీలో ఉన్నామనే గర్వం మనకి ఎప్పటికీ ఉంటుందన్నారు. పార్టీ కోసం పనిచేస్తున్న ప్రతి ఒక్కరూ సభ్యత్వం తీసుకోవాలని.. మన పార్టీ సానుభూతిపరులుగా ఉన్న వారు కూడా సభ్యత్వం తీసుకునేలా చొరవ తీసుకోవాలన్నారు. భవిష్యత్తులో తెలుగుదేశం పార్టీలో ఏవైనా నామినేటెడ్ పదవులు కావాలన్నా లేక స్థానిక సంస్థల్లో అవకాశం ఇవ్వాలన్న సభ్యత్వ నమోదు కచ్చితంగా ఉండాలన్నారు. టిడిపిలో వంద రూపాయలు కట్టి సభ్యత్వ నమోదు తీసుకుంటే ఐదు లక్షల వరకు బీమా సౌకర్యం ఉంటుందని శ్రీరామ్ వివరించారు. గతంలో రెండు లక్షల రూపాయలు ఉన్నదానిని ఇప్పుడు ఐదు లక్షల వరకు పెంచారన్నారు. కుటుంబ పెద్దకు ఏదైనా అనుకోకుండా ఇబ్బంది కలిగితే వారి పిల్లలకు ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా విద్యనందించే బాధ్యత కూడా టిడిపి తీసుకుంటుందన్నారు. కార్యకర్తల సంక్షేమం కోసం ఇలా ఎన్నో కార్యక్రమాలు నారా లోకేష్ తీసుకొచ్చారని శ్రీరామ్ వివరించారు. ఎన్నికలకు ముందు మనం ఎన్డీఏ గెలుపే లక్ష్యంగా పనిచేశామని... ఇప్పుడు నాలుగు నెలల తర్వాత పార్టీ మనకు ఈ బాధ్యత ఇచ్చిందన్నారు. అందుకే ధర్మవరం నియోజకవర్గాన్ని సభ్యత్వ నమోదులో ముందు వరుసలో ఉండేలా చూద్దామని ఇందుకోసం వార్డు స్థాయి నుంచి ప్రతి ఒక్కరు కృషి చేయాలని శ్రీరామ్ పిలుపునిచ్చారు.

# భక్తుల దర్శనాలపై శ్రీశైలం దేవస్థానం కీలక నిర్ణయం



భక్తుల దర్శనాలపై శ్రీశైలం దేవస్థానం కీలక నిర్ణయం తీసుకుంది. నవంబర్ 2 నుండి డిసెంబర్ 1 వరకు కార్తీక మాసోత్సవాలు జరగనున్నాయి. ఈ క్రమంలో కార్తీక శని, ఆది,సోమ,పౌర్ణమి,ఏకాదశి రోజులలో సామూహిక,గర్భాలయ అభిషేకాలు, స్పర్శ దర్శనాలను శ్రీశైలం దేవస్థానం రద్దు చేసింది.కార్తీకమాసం రద్దీ రోజులలో భక్తులందరికి శ్రీస్వామివారి అలంకార దర్శనానికి మాత్రమే అనుమతి ఇచ్చింది. రద్దీ రోజులలో అమ్మవారి అంతరాలయంలో కుంకుమార్చన రద్దు చేయగా.. ఆశీర్వచన మండపంలో అందుబాటులో ఉండనుంది. సాధారణ రోజులలో సామూహిక అభిషేకాలు, స్పర్శ దర్శనాలు మూడు విడతలుగా అందుబాటులో ఉండనున్నాయి. కార్తీక మాసం రద్దీ రోజులలో 500 టికెట్ పొందిన భక్తులకు కూడా అలంకార దర్శనానికి మాత్రమే అనుమతి లభించనుంది.

# మమతల మూర్తి... చల్లపల్లి రాధమ్మ..

**కిసాన్ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ అధినేతల మాతృమూర్తి**
**తెలంగాణ సాయుధ పోరులో భర్త కటకటాల పాల్కైనా కుటుంబానికి వెన్నుదన్నులా నిలిచిన ధీశాలి**
**వ్యాపార రంగాల్లో సాంకేతికను అద్దిన ఖమ్మంలో పేరున్న సంస్థలు వారివే..**
**ఓటమి నేర్పిన పాఠాలతో గెలుపు మెట్లుగా ఎంచుకున్న సకుటుంబం**



**ఖమ్మం, జిల్లా ప్రతినిధి – వేల్పుల మురళి (శుభోదయం న్యూస్ ప్రత్యేక కథనం):**

పుట్టుకతోనే పరిమళించడం తెలిసిన నవ్య సాంకేతిక పరిజాతాల్లాంటి కొడుకులను కన్న మాతృమూర్తి ఆమె...తెలంగాణ సాయుధ పోరులో నిరంకుశ నిజాం రజాకార్లను ఎదురించి తెగించి పోరాడిన తన భర్త కటకటాల పాల్కైనా కుటుంబానికి వెన్నుదన్నులా నిలిచిన ధీశాలి ఆ మమతల మూర్తి... ప్రయత్న లోపం కన్నా ఓటమి మరొకటి లేదని నమ్మిన విలువైన సిద్ధాంతాన్ని వ్యాపారంలో ఎన్ని సార్లు ఓటమి పలకరించి వెక్కిరించినా వెన్ను చూపని ధీరులను ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌కు పరిచయం చేసి.. అనుభవాలు ఇచ్చిన ఓటమిని గెలుపు మెట్లుగా మార్చుకున్న ఆమె కుటుంబం నేటి తరానికి నిజమైన మార్గదర్శి.. ఇంతకీ ఆమె ఎవరనేగా మీ సందేహం.. ఖమ్మం గుమ్మం వేదికగా ఖమ్మం లోనే మరెవరూ గుర్తింపు పొందని సాంకేతిక విప్లవాన్ని సరికొత్తగా పరిచయం చేసిన కిసాన్ ఆటో మోబైల్స్, చల్లపల్లి గార్డెన్‌తో పాటు అనేక వ్యాపార రంగాల్లో విజయాలను ఒడిసి పట్టిన ఆయా సంస్థల అధినేతల మాతృమూర్తి చల్లపల్లి రాధమ్మ. తొమ్మిది పదుల వయసులో 13 అక్టోబర్ 2024న రాధమ్మ ఈ లోకం వీడిపోయారు. ఎన్నో అద్భుతమైన ఆవిష్కరణలకు అధ్యులుగా ఉన్న వీరి ఉమ్మడి కటుంబం సాధించిన ప్రగతి నేటి తరానికి నిజమైన ఆదర్శం. కిసాన్ ఆటోమొబైల్స్ వ్యవస్థాపకులు చల్లపల్లి శ్రీరామమూర్తి సతీమణి రాధమ్మ, వారి కుమారులు చల్లపల్లి కోటేశ్వరరావు, సత్యనారాయణ, సీతారామయ్య, నాగేశ్వరరావు, శ్రీనివాసరావు గురించి శుభోదయం న్యూస్ అందిస్తోన్న ప్రత్యేక కథనం...

**ఇదీ చల్లపల్లి శ్రీరామమూర్తి, రాధమ్మ ప్రస్థానం....**

గుడివాడ సమీపంలోని దెంటకూరు గ్రామానికి చెందిన వెంకట్రామయ్య, సరస్వతి దంపతుల కుమారుడు శ్రీరామమూర్తి, ఖమ్మం జిల్లా బోనకల్ సమీపంలోని ముష్టికుంట గ్రామానికి చెందిన కొంగర పాపయ్య, బసవమ్మ దంపతుల ఐదుగురు సంతానం(కొంగర నరసయ్య, కోటయ్య, రాధమ్మ, వెంకటేశ్వరరావు, లక్ష్మీ కాంతమ్మ)లో మూడో సంతానం రాధమ్మ. శ్రీరామమూర్తి, రాధమ్మ దంపతులకు మొత్తం 8మంది ముత్యాల్లాంటి సంతానం. కాగా అందులో ఐదుగురు (చల్లపల్లి కోటేశ్వరరావు(లేటు), సత్యనారాయణ, సీతారామయ్య, నాగేశ్వరరావు, దేవేందర్‌రావు, శ్రీనివాసరావు) కుమారులు, ఇద్దరు (కనకదుర్గ, రాధిక) కూతుళ్లున్నారు. వివిధ వ్యాపార సంస్థల అధినేతలుగా మాతృమూర్తి చల్లపల్లి రాధమ్మ కుమారులు విజయం సాధించారని చెప్పక తప్పదు. ఎంత ఎదిగినా అంతగా ఒదిగి ఉండే స్వభావం ఉన్న వారి కుమారులు నేటికీ తాము సాధించాల్సినవి చాలానే ఉన్నాయని చెపుతుండటం వారిలోని దార్శనికతకు నిదర్శనం. రైతు కుటుంబానికి చెందిన చల్లపల్లి శ్రీరామమూర్తి పెద్ద కుటుంబాన్ని సాకేందుకు గాను తొలుత వ్యవసాయాన్ని నమ్ముకుని 1966లోనే నలగొండ జిల్లాలో రష్యా టెక్నాలజీతో రూపుదిద్దుకున్న డీటీ 14 అనే ట్రాక్టర్‌ను భూమి దున్నడానికి, వ్యవసాయ పనుల నిమిత్తం వాడే వారు. అప్పట్లో ఉమ్మడి నలగొండ జిల్లాలో ఉన్న రెండే రెండు ట్రాక్టర్లలో శ్రీరామమూర్తి ట్రాక్టర్ ఒకటి కావడం విశేషం. అనేక ప్రాంతాల నుండి ఎడ్ల బండ్లపై రైతులు, వ్యవసాయ కూలీలు ఈ ట్రాక్టర్‌ను చూసేందుకు తండోపతండాలుగా తరలివచ్చేవారు. కొంత కాలం వ్యవసాయం చేసి తరువాత 1972లో మిర్యాలగూడెంలోని సాగర్‌రోడ్, శకుంతల థియేటర్ సమీపంలో సత్యనారాయణ జనరల్ ఇంజనీరింగ్ వర్క్‌షాప్‌ను నెలకొల్పారు. ఇలా వర్క్‌షాప్‌కు అంకురార్పణ చేసిన శ్రీరామమూర్తి ఒక వైపు కుమారులను చదివిస్తూనే తన సతీమణి రాధమ్మ సహకారంతో వ్యాపారంలో అడుగులు ముందుకు వేశాడు. ఇలా కొంతకాలం అయిన తరువాత కుమారులు చేతికంది రావడంతో వారిని సైతం ఆటోమోబైల్ రంగంలోకి నడిపించారు.

**1978లో ఖమ్మం గుమ్మంలో తొలి అడుగు...**

నలగొండ జిల్లాలో 1966లోనే అత్యాధునిక ట్రాక్టర్‌ను పరిచయం చేసి ఆటోమోబైల్ రంగంలోకి అడుగుపెట్టిన కొన్నేండ్లకే ఖమ్మం నగరానికి చేరుకున్నారు. జిల్లాలో మరెక్కడా లేనంతగా తమ వ్యాపార సంస్థలు స్థాపించి సాంకేతిక విప్లవాన్ని ఖమ్మం వేదికగా పరిచయం చేశారు. అద్భుత ఉత్పాదక శక్తులుగా ఎదిగి అపరచాణక్యులుగా తమ వ్యాపారంలో రాణించారు. ఈ క్రమంలోనే 1996లో కొంత మంది పోటీ వ్యాపారుల కన్ను ఈ కుటుంబంపై పడిరది. రెండు సార్లు వ్యాపారంలో పోటీ దారులుగా ఉన్న వారు ఈ కుటుంబపై దాడి చేశారు. స్టూవర్ట్ పురం బందిపోట్లు వచ్చి ఇంటిని లూటీ చేసే ప్రయత్నం చేయగా ఉమ్మడి కుటుంబం అంతా కలిసి బందిపోట్లపై తిరగబడ్డారు. ఇలా అనేక రకాల ఇబ్బందులు ఎదురైనా వ్యాపారాన్ని కొత్త పుంతలు తొక్కిస్తూ అనుకున్న లక్ష్యం వైపు అడుగులు వేశారు. కాలం విసిరిన సవాళ్లకు ఎదురెళ్లి విజయాలను ఒడిసి పట్టి తమ వ్యాపార సామ్రాజ్యంలో వెలుగు పూలు పూయించారు. ఈ క్రమంలోనే ఉన్నత చదువులు చదివి ఉద్యోగాల్లేని వందలాది మంది ఉమ్మడి ఖమ్మం జిల్లా నిరుద్యోగ యువతకు ఉపాధి చూపారు.

**అద్భుత ఆవిష్కరణలకు నాంది పలికింది ఇక్కడే...**

ఆటోమొబైల్ రంగంలో ఉమ్మడి ఏపీలోనే ప్రత్యేకంగా పేరుగాంచడంతో ఆనాడు ఖమ్మంలో కిసాన్ ఆటోమొబైల్స్ సంస్థకు, ఆ తరువాత కాలంలో కిసాన్ కన్‌స్ట్రక్షన్స్, కిసాన్ ఎర్త్ మూవర్స్ సంస్థలకు అంకురార్పణ గావించారు. చల్లపల్లి సోదరులైన కోటేశ్వరరావు, సీతారామయ్య, నాగేశ్వరరావు, దేవేందర్‌రావు, శ్రీనివాసరావు ఆటోమొబైల్స్ రంగాన్ని ఖమ్మం వేదికగా కొత్త పుంతలు తొక్కించారు. 1983లో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వంలోని గవర్నమెంటు వాహనాలను రిపేర్ చేసే ఆథరైజేషన్ సర్టిఫికెట్ దక్కించుకోవడంతో ఇక వీరి వ్యాపారం మూడు పువ్వులూ, ఆరు కాయలుగా వర్ధిల్ల సాగింది. ఫలితంగా వీరి సంస్థ అనూహ్యంగా ఎల్లల్లేకుండా విస్తరించింది. వారి సోదరుడు సత్యనారాయణ 1984లో ఢిల్లీ యూనివర్సిటీలో ఎంఎస్సీ ఫిజిక్స్ పూర్తి చేశారు. ఆ తరువాత సత్యనారాయణ ఖమ్మం వచ్చి ఇంటర్ చదువుతున్న పేద విద్యార్థులకు ఫిజిక్స్, కెమిస్ట్రీ, మాథ్స్, ఇంగ్లీషును ఉచితంగా బోధించారు. 1988లో క్యూబిక్స్ కంప్యూటర్స్ సంస్థను ఆనాడు డా.హరీశ్ గారితో కలిసి శ్రీరామమూర్తి, రాధమ్మ కుమారులు కోటేశ్వరరావు, సత్యనారాయణ, తదితరులు జిల్లాలో మొట్టమొదటి కంప్యూటర్ సంస్థను ఏర్పాటు చేశారు. నాడు ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిషత్ చైర్మన్‌గా ఉన్న చేకూరి కాశయ్య చేతుల మీదుగా క్యూబిక్స్ కంప్యూటర్ ఇన్‌స్టిట్యూట్‌ను ఆరంభించడం గమనార్హం. ఇలా ఉమ్మడి కుటుంబంగా ఉంటూ అనేక రంగాలను కలుపుకుంటూ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్‌గా మార్చేశారు.

**అమ్మానాన్న ఆశీస్సులతో వ్యాపారాభివృద్ధి...**

వారి పెద్ద కుమారుడు కోటేశ్వరరావు, తదితర సోదరులు 1998 వరకూ వివిధ రంగాల్లో వ్యాపారాలను ప్రారంభించారు. ఉమ్మడి కుటుంబంగా ఉంటూనే 2000లో కిసాన్ ఎర్త్‌మూవర్స్, కిసాన్ స్టోన్ క్రషర్, రోడ్ లేయింగ్ మిషనరీ, డ్రమ్ మిక్స్ ప్లాంట్‌ను స్థాపించారు. తమ వ్యాపారం విస్తరిస్తున్న దశలోనే శ్రీరామమూర్తి 2000 సంవత్సరం డిసెంబర్‌లో మృతిచెందారు. 2009లో ఉమ్మడి ఖమ్మం జిల్లా చరిత్రలోనే మొట్టమొదటి సారిగా ఖమ్మంలోని సాయి ప్రభాత్ నగర్‌లో చల్లపల్లి గార్డెన్‌ను, తొలిసారిగా ఏసీ ఫంక్షన్ హాల్‌ను నిర్మాణం చేశారు. 2015లో ఫ్రాన్స్ టెక్నాలజీతో ఆస్ఫాల్ట్, బ్యాచింగ్ మిక్స్ ప్లాంట్‌ను స్థాపించారు. రెడ్ మిక్స్ ప్లాంట్‌లో ది బెస్ట్ కాంక్రీట్ బాచింగ్ ప్లాంట్, ఇటాలియన్ సాంకేతిక పరిజ్ఞానంతో జిల్లాలో మొట్ట మొదటి సారిగా అత్యంత నాణ్యమైన మిక్సింగ్ ప్లాంట్‌ను రూపుదిద్దారు. అనంతరం భద్రాచలంలోని ఐటీసీ పేపర్ మిల్లుకు అస్ట్రియా, ఫిన్‌లాండ్ దేశాల సాంకేతిక మిషనరీతో ఉడ్ హ్యాడ్లింగ్ మిషనరీని పరిచయం చేశారు. ప్రస్తుతం అన్ని పేపర్ మిల్లుల్లోనూ ఇదే తరహా సాంకేతికతను వాడటం గమనార్హం. 2018,19 కరోనా సమయంలో జర్మనీ, ఇటాలియన్ టెక్నాలజీతో లేజర్ ఫ్రీ కాస్ట్ ఇండస్ట్రీని ప్రారంభించారు. ఈ పరిశ్రమ ద్వారా తయారైన పిల్లర్లు(కాలమ్స్), బీములు, వాల్స్, శ్లాబులు ఆధునిక టెక్నాలజీతో ఖమ్మం జిల్లాలో ప్రారంభించారు. కాగా ప్రస్తుతం ఖమ్మంలో ఓ ఇంటర్‌నేషనల్ స్కూల్ నిర్మాణం ఇదే టెక్నాలజీతో నిర్మాణం జరుగడం గమనార్హం.

చల్లపల్లి సోదరుల్లో సత్యనారాయణ ఆధునిక సాంకేతికపై అహర్నిశలు పరిశోధనలు, అభివృద్ధికోసం నిరంతరం తపన పడుతుంటారు. మిగతా కుమారుల్లో కోటేశ్వరరావు ఆటోమొబైల్స్, సీతారామయ్య ఎర్త్ మూవర్స్, నాగేశ్వరరావు కిసాన్ కన్‌స్ట్రక్షన్, హెవీ మిషనరీ, ఎస్ఎస్ ఎంటర్ ప్రైజెస్‌కు చెందిన సంస్థలను నిర్వహిస్తున్నారు. కోల్ ఫీడిరగ్‌ను పర్యవేక్షిస్తున్నారు. మరో కుమారుడు దేవేందర్‌రావు బ్లాక్ గ్రాన్కెట్, మైనింగ్ వ్యవస్థలను పర్యవేక్షిస్తున్నారు. చిన్న కుమారుడు శ్రీనివాస్ రోడ్ కాంట్రాక్ట్‌లు, ఓ ఇంటర్ నేషనల్ స్కూల్‌కు డైరెక్టర్‌గా ఉన్నారు. ఐటీసీ కాంట్రాక్టర్‌గానూ, పర్యవేక్షిస్తున్నారు.

అన్నదమ్ముల్లో పెద్దవారైన కోటేశ్వరరావు, సత్యనారాయణ తమ సోదరులను సాధించాల్సిన లక్ష్యం వైపు అడుగులు వేయిస్తున్నారు. తన జీవితాన్ని పరిపూర్ణం చేసుకున్న మహా అన్నపూర్ణగా రాధమ్మ బండెడు కుటుంబాన్ని మోస్తూ 13 అక్టోబర్ 2024న 92 ఏండ్ల వయసులో వయోభారంతో ఈ లోకాన్ని వీడారు. పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు రాధమ్మ మృతికి సంతాపం తెలిపారు. చేపట్టిన ప్రతీ పనినీ, లాభాల బాట పట్టించి నూతన మార్గాల దార్శనికులుగా ఆమె తనయులు వారి పేరును సార్థకం చేస్తున్నారు. పవిత్రమైన ఆశయంతో ఒక యజ్ఞంలా సాగుతున్న వీరి వ్యాపార సామ్రాజ్యం రాబోవు రోజుల్లో మరిన్ని విజయాలు సాధించాలని కోరుకుందాం.

## కిసాన్ గ్రూప్స్‌లో సాంకేతిక విప్లవం...

ఆటోమొబైల్స్ రంగంతో పాటు వివిధ రంగాల్లో అడుగులు వేసిన రాధమ్మ తనయులు ఖమ్మంలో తమ వ్యాపార సంస్థలు స్థాపించి సాంకేతిక విప్లవాన్ని ఖమ్మం వేదికగా పరిచయం చేశారు. ఈ క్రమంలోనే కాంట్రాక్టర్లుగా మరో రంగంలోకి అడుగు పెట్టి రహదారుల నిర్మాణాలు నాణ్యతగా పూర్తిచేసి పేరు తెచ్చుకున్నారు. నూతన ఒరవడితో సరికొత్త ఫలితాలు రాబట్టారు. 1991లో ఆఫ్‌సెట్ ప్రింటింగ్ ప్రెస్ నెలకొల్పారు. ఈ నేపథ్యంలోనే 1998లో కిసాన్ రైస్ ప్రొడక్ట్స్ ప్రయివేటు లిమిటెడ్‌ను స్థాపించారు. ఈ రైస్ మిల్లులోనే బ్యాగ్ లిఫ్టింగ్ మిషన్‌ను స్వీడన్ దేశం నుండి, రైస్ మిల్లింగ్ మిషన్‌ను జపాన్ నుండి తెప్పించారు. ఇలా సరికొత్త సాంకేతిక మిషనరీలతో వరిపొట్టు వృథాగా పోకుండా వాటితోనే ప్రత్యేక యంత్రాల సాయంతో కో జనరేషన్ (సొంతంగా విద్యుత్ ఉత్పత్తిని) తయారు చేసుకున్నారు. ఇది యావత్ భారతదేశంలోనే రైస్ ఇండస్ట్రీలో ప్రవేశ పెట్టడం మొదటి సారి కావడం విశేషం. ఖమ్మంలో తమ వ్యాపార సంస్థలు స్థాపించి సాంకేతిక విప్లవాన్ని పరిచయం చేసిన వీరి సూచనల కోసం ఆ రోజుల్లోనే (నేడు ప్రఖ్యాతిగాంచిన లలిత (బ్రాండ్ రైస్) లలిత రైస్ ప్రొడక్ట్స్ అధినేతలు వచ్చి కిసాన్ రైస్ ప్రొడక్ట్స్ మిషనరీని పరిశీలించి వెళ్లారు.

## ఇంటి అల్లుళ్లూ అభివృద్ధిలో భాగస్వాములే...

1972లో ఈ కుటుంబంలో పెద్దల్లుడు ఎడ్లపల్లి నాగేశ్వరరావు (వరంగల్ జిల్లా, మంగపేట, మండలం గాంధీనగరం) తొలుత స్వగ్రామంలో వ్యవసాయం చేపట్టారు. అనంతరం 1986లో ఆటోమొబైల్స్ ప్రారంభించే సమయంలో బావమరుదులతో కలిసి కిసాన్ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ అభివృద్ధిలో తానూ భాగస్వామిగా విశేషంగా కృషి చేశారు. ఇక హైదరాబాద్‌కు చెందిన రెండో అల్లుడు కాట్రగడ్డ రాంబాబు తొలుత తాను మెడికల్ రిప్రజంటేటివ్‌గా పనిచేసిన తరువాత తానే సొంతంగా ఏడాదికి రూ.150 నుండి రూ.200 కోట్ల టర్నోవర్ ఉన్న సంస్థకు అధిపతి అయ్యారు.